
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శనివారం | 21 | మార్చి | 2026 ◆ పేజీలు : 13


## ప్రజాజ్యోతి కథనాలకు స్పందించిన కలెక్టర్ డా. సత్య శారదా

## పర్వతగిరి పీహెచ్ సీ పై
# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం.. ఇద్దరికి షోకాజ్ నోటీసులు



ప్రజాజ్యోతి ఎఫెక్ట్

**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి పీహెచ్సీ వ్యవహారంపై ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితమైన వరుస కథనాలకు స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా, సమస్యలపై వెంటనే చర్యలు తీసుకుంటూ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పేద ప్రజలకు అందించే వైద్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద స్పష్టం చేశారు. శుక్రవారం పర్వతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, రికార్డు నిర్వహణ తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డాక్టర్లు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్‌ను తనిఖీ చేసిన కలెక్టర్ విధులకు గైర్హాజరైన సీనియర్ అసిస్టెంట్ తిరుపతి, విధుల్లో అలసత్వం ప్రదర్శించిన హెల్త్ సూపర్వైజర్ వసంతకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అత్యవసర విభాగం సిబ్బంది ఎల్లప్పుడూ

మిగతా 2 లో...

## జిల్లాలో ఈ-ఆఫీస్ వ్యవస్థకు కలెక్టర్ శ్రీకారం
## పేపర్‌లెస్ పరిపాలనకు తొలి అడుగు

- సేవలు వేగవంతం పారదర్శకత పెంపు లక్ష్యం : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి)** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న ఈ–ఆఫీస్ నిర్వహణ ద్వారా ఫైళ్ల పరిష్కారం పారదర్శకంగా, వేగవంతం అవుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో

మిగతా 2 లో...

## ముస్లిం సోదర సోదరీమణులకు
# రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట మార్చి 20, ప్రజా జ్యోతి** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం ఆత్మపరిశుద్ధికి, నియమ నిష్ఠలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఉపవాస దీక్షలు మనసుకు నియంత్రణను, జీవనంలో క్రమశిక్షణను అందించడంతో పాటు, సమాజంపై సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈద్–ఉల్–ఫితర్ పండుగ ఉపవాస దీక్షల అనంతరం ఆనందాన్ని పంచుకునే పవిత్ర వేడుకగా భావించబడుతుందని తెలిపారు.సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం,

మిగతా 2 లో...

## గ్యాస్ వినియోగదారులు
# నిబంధనలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ఏటూర్ నాగారం, మార్చి 20, ప్రజాజ్యోతి** గృహ అవసరాలకు గ్యాస్ సిలిండర్లను బుక్ చేసుకునే వినియోగదారులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గ్యాస్ సిలిండర్ల కొరత, బ్లాక్ మార్కెట్లో అమ్మకాలు అంటూ కొన్ని మీడియాల్లో వస్తున్న వార్తల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం మండల కేంద్రంలోని

మిగతా 2 లో...




# పర్వతగిరి పీహెచ్‌సీపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ







(మొదటి పేజీ తరువాయి...)

అందుబాటులో ఉండాలని, మందుల కొరత లేకుండా తగిన స్టాక్ ఉంచాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించిన ఆమె, ఆసుపత్రి మరుగుదొడ్లలో నీటి సదుపాయం సరిగా లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, ప్రతి రెండు గంటలకు ఒకసారి టాయిలెట్లను శుభ్రం చేసి రికార్డులో నమోదు చేయాలని సూచించారు. వేసవి నేపథ్యంలో రోగులకు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేస్తోందని, అందుకు తగిన విధంగా వైద్య సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి సంతృప్తిగా సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, తహసిల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, మెడికల్ ఆఫీసర్లు ఉదయ్ రాజ్, మౌనిక పాల్గొన్నారు.

# జిల్లాలో ఈ-ఆఫీస్ వ్యవస్థకు కలెక్టర్ శ్రీకారం పేపర్‌లెస్ పరిపాలనకు తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి...)

మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిపాలనను ఆధునికీకరించి పనితీరులో జవాబు దారీతనాన్ని పెంచే విధంగా ఈ–ఆఫీస్ నిర్వహణకు శ్రీకారం చుట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని కార్యాలయాల్లో పేపర్ వినియోగాన్ని తగ్గిస్తూ, ఫైళ్లను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే విధానాన్ని అమల్లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ–ఆఫీస్ అమలు ద్వారా ఫైళ్ల ప్రాసెసింగ్ వేగవంతమవుతుందని, నిర్ణయాలు త్వరితగతిన తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖలో ఈ విధానాన్ని సమర్థవంతంగా వినియోగించి, ప్రజలకు సేవలు మరింత మెరుగ్గా అందించాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది ఈ–ఆఫీస్ వ్యవస్థపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అవసరమైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. ఫైళ్ల నిల్వ, ట్రాకింగ్ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు నిబంధనలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

హెచ్.పీ గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ గోదామును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్యాస్ సిలిండర్ల సరఫరా పై అక్కడి యాజమాన్యంతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ బుకింగ్, సరఫరా ప్రక్రియలో ప్రజలు అవగాహనతో వ్యవహరించాలని సూచించారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నిబంధనల ప్రకారం ప్రతి సిలిండర్ బుకింగ్‌కు మధ్య 45 రోజుల గ్యాప్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఈ గడువు పూర్తికాకముందు మళ్లీ బుకింగ్ చేయడానికి ప్రయత్నిస్తే ఓటిపి నంబర్ రాదని, కాబట్టి ప్రజలు అనవసరంగా గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్దకు రావద్దని సూచించారు. గృహ అవసరాలకు గ్యాస్ బుకింగ్ సంబంధించి గతంలో వచ్చిన మెసేజ్లో ఉన్న తదుపరి బుకింగ్ తేదీ చూసుకుని ఆ తేదీకి మాత్రమే బుకింగ్ చేయాలని, గ్యాస్ బుక్ చేసిన వారికి సంబంధిత గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నిర్దేశిత సమయంలోగా వినియోగదారుల ఇంటి వద్దకే వచ్చి సిలిండర్లను సరఫరా చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ ఏజెన్సీ కేంద్రాల వద్ద గందరగోళం నివారించేందుకు ఓటిపి వచ్చిన వారికి ఒక లైన్ ఏర్పాటు చేసి సిలిండర్లను సరఫరా చేయాలన్నారు.



అలాగే ఓటిపి రాని వారికి అవసరమైన సమాచారాన్ని అందించేందుకు ప్రతి గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ హెల్ప్ డెస్క్ వద్ద వినియోగదారులకు బుకింగ్ స్టేటస్, ఓటిపి సమాచారం, తదుపరి బుకింగ్ తేదీ, తదితర వివరాలను అందించాలన్నారు. గ్యాస్ బుకింగ్‌కు సంబంధించి నిర్దేశిత గ్యాస్ బుక్ లోని కన్స్యూమర్ నెంబర్ తో రిజిస్టర్ అయిన మొబైల్ నెంబర్ నుంచే వినియోగదారులకు ఓటిపి వస్తుందని, మొబైల్ నెంబర్ మార్పులు అనుమతించబడవని తెలిపారు. ఇది బ్లాక్ మార్కెటింగ్ నివారణ కోసం తీసుకున్న చర్యగా పేర్కొన్నారు. ప్రతి గ్యాస్ సిలిండర్‌కు ప్రత్యేక సీరియల్ నెంబర్ ఉంటుందని, సిలిండర్ దుర్వినియోగం లేదా ఇతరులకు మళ్లింపు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత వినియోగదారుడు మళ్లీ గ్యాస్ సిలిండర్ కోసం బుక్ చేసుకున్నప్పుడు డెలివరీ సమయంలో ఇదివరకు ఇచ్చిన సిలిండర్‌ను నంబర్ సరిచూసుకుని గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్లో అమ్ముకునే వారిపై అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 8 ఏజెన్సీల పరిధిలో గృహ అవసరాలకు సంబంధించి 86896, వాణిజ్య అవసరాలకు సంబంధించి 254 గ్యాస్ కనెక్షన్లు ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు సుమారు. 943 గృహ అవసరాల గ్యాస్ బుకింగ్ లు జరుగుతున్నట్లు చెప్పారు. జిల్లాకు రోజుకు సుమారు 942 గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని, గ్యాస్ కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ప్రజలు భవిష్యత్తులో గ్యాస్ కొరత రావచ్చేమోనని అనుమానాలతో ముందుగానే బుక్ చేసుకోవడం వలన ఆయా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు సిలిండర్ల కోసం బారులు తీరాల్సి వస్తుందని పేర్కొన్నారు. వినియోగదారులు అపోహలను వీడి అనవసరంగా భయపడకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దేశిత సమయంలోనే గ్యాస్ సిలిండర్ ల కోసం బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్యాస్ డిస్ట్రిబ్యూటరీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రదేశాల్లో సమగ్ర వివరాలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వినియోగదారులకు ప్రతి రోజు గ్యాస్ సిలిండర్ల సరఫరా, బుకింగ్స్, ఫిర్యాదులపై నివేదికలు సమర్పించాలని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జీబీవీలు, గురుకులాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు సిలిండర్ల కొరత లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట డి ఎం సివిల్ సప్లయ్ క్రిష్ణ వేణి, డి టి విజయ్ కుమార్, సర్పంచ్ కాకుల మద్రి శ్రీలత, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు, తదితరులున్నారు.

# ప్రజా పాలన- రైతు మహోత్సవం

- మండలం నుంచి తరలిన 51 మంది వ్యవసాయం, అనుబంధ రైతులు




**ఖానాపురం /మార్చి: 20(ప్రజా జ్యోతి )** రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక లో భాగంగా 20నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా, ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట్ట లో తలపెట్టిన రైతు మహోత్సవానికి ఖానాపురం మండలానికి చెందిన 51 మంది వ్యవసాయ, అనుబంధ రైతులు తరలి వెళ్లారు. స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో నర్సంపేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ ఎడ్ల బిక్షం రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి బయలుదేరారు. ఈ సందర్భంగా బిక్షం రెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు తలపెట్టే మహోత్సవంలో 'రైతులు మరియు శాస్త్రవేత్తలతో ముఖాముఖి'వ్యవసాయ మరియు ఇతర అనుబంధ శాఖలకు సంబంధించిన శాస్త్రవేత్తలకు సంబంధించిన ఆయా నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు వివరిస్తారన్నారు. అలాగే అక్కడ వ్యవసాయ మరియు ఇతర అనుబంధ శాఖలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 150 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వాటిని తిలకించి రైతులు నూతన సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారి అంకుషావలి , రైతులు జాడి అచ్యుతం, నూనవత్ మోహన్, బానోతు తేజు, సుబ్బారావు, సభవట్ సురేష్, లావుడియా రాంజీ, బానోత్ కోటి, నరసింహ తదితరులు ఉన్నారు.

# ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి...)

పరస్పర గౌరవాన్ని పెంపొందించడంలో రంజాన్ ప్రత్యేకమైన ప్రాధాన్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో వివిధ మతాల ప్రజలు ఐక్యంగా, సామరస్యంతో జీవించడం రాష్ట్ర గొప్ప సంప్రదాయమని, ఈ సంస్కృతి మరింత బలపడాలని ఆకాంక్షించారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని ప్రార్థించారు. ముస్లిం సోదరులు చేసే ప్రార్థనలు సమాజానికి శాంతి, శ్రేయస్సు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ మరోసారి వర్ధన్నపేట నియోజకవర్గ ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి



**శాయంపేట మార్చి 20 ప్రజాజ్యోతి:** బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 23 నా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించనున్నామని మండల అధ్యక్షుడు నరహరి శెట్టి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను మోసం చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. రైతులకు పూర్తి రుణమాఫీ, యువతకు ఉద్యోగాలు, మహిళలకు భద్రత వంటి ముఖ్య హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి వంటి సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, సాధారణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో ప్రజల హక్కుల కోసం, ప్రభుత్వం వెంటనే తన తప్పులను సరిదిద్దుకునేలా ఒత్తిడి తేవడానికి "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వేయి స్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో

# ఉగాది ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

- నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు శ్రీ రామ కళ్యాణ బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.
- సముద్రాల శఠగోపాచార్యులు పంచాంగ శ్రవణం
- ఆలయ ఈవో డి. అనిల్ కుమార్ పర్యవేక్షించారు





**హనుమకొండ మార్చి 19 (ప్రజా జ్యోతి)** చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పురస్కరించుకొని ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉదయం 5 గంటలకు మంగళ వాయిద్యాలతో కార్యక్రమాలు ప్రారంభమై, ఉత్తిష్ట గణపతికి పంచామృతాభిషేకం, రుద్రేశ్వర స్వామికి ఏకాదశి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం విష్ణు ఆలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. విశ్వక్సేన పూజ, మండపారాధన, విగ్రహ ప్రతిష్ఠాపన, నవగ్రహారాధన, స్వస్తి పుణ్యాహవాచనం, పాలికా పూజ, అంకురారోపణ, బేరి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. పంచరాత్ర ఆగమ విధానంలో ధ్వజారోహణం చేసి, శ్రీసూక్తంతో రక్షాబంధనాలు, నిరాజనం, మంత్రపుష్పం, ఉగాది పచ్చడినివేదన చేశారు.యాగశాలలో అగ్ని ప్రతిష్ఠాపన చేసి సుదర్శన హోమం ప్రారంభించారు. ఈ మహా సుదర్శన హోమం తొమ్మిది రోజుల పాటు కొనసాగనుంది.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమ దంపతులు గురువారం ఉదయం 11 గంటలకు శ్రీరామ కళ్యాణం బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.సాయంత్రం ఆలయ ప్రాంగణంలో మంగళ వాయిద్యాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు సముద్రాల శఠగోపాచార్యులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. తిథి, వారం, నక్షత్రం, యోగ, కరణాల వివరాలతో పాటు ద్వాదశ రాశుల ఆదాయ–వ్యయ ఫలితాలను వివరించారు.అనంతరం జరిగిన కవి సమ్మేళనంలో వలస పైడి, పొట్లపల్లి శ్రీనివాస్, శంఖేసి శంకరరావు, మహమ్మద్ సిరాజుద్దీన్, అరుణ కీర్తిపతాక, తిరునగరి నరేందర్, మెరుగు అనురాధ, తాండ్ర చిరంజీవి, వహీద్ గుల్షన్, రామరత్నమాల, బిటవరం శ్రీమన్నారాయణ తదితర కవులు పాల్గొని సమాజం, ప్రకృతి, దేశ పరిస్థితులపై కవిత్వంవినిపించారు. కవులను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శ్రీమతి తాడూరి రేణుక బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు భక్తులనుఆకట్టుకున్నాయి.సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గట్టు మహేష్ బాబు, ఓసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ పోలాడి రామారావు, ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, చొల్లేటి కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హామీలు కేవలం మాటలకే పరిమితం



**శాయంపేట మార్చి 20 ప్రజా జ్యోతి :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు కేవలం మాటలకే పరిమితం అయ్యాయని తెలంగాణ ఉద్యమకారుడు సామాజిక సేవకుడు అమ్మ అశోక్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర యువత ఎంతగానో ఎదురు చూస్తున్న నిరుద్యోగ భృతి పై ఎలాంటి ప్రకటనలు చేయకపోవడం బాధాకరం అన్నారు. యువతకు అత్యంత కీలకమైన జాబ్ క్యాలెండర్ పై ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ఉపశమనం కలిగించే విధంగా ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారంటీలు కూడా అమలు దశలో కనిపించకపోవడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు.ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన రాజకీయాలు చేస్తూ, ప్రజల సమస్యలను పక్కన పెట్టిందని అన్నారు. యువత భవిష్యత్తుతో ఆటలాడకుండా వెంటనే హామీలను అమలు చేసి, స్పష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలు నమ్మి ఇచ్చిన అధికారాన్ని వాగ్దానాలకే పరిమితం చేయకుండా, ఆచరణలో చూపించాలి. లేని పక్షంలో యువత తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

## భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్రులు

- – రెండో రోజు లక్ష పుష్పార్చన ఘనంగా
- అందరు అమ్మవారి అనుగ్రహం పొందాలి ఈవో రామల సునీత



**హనుమకొండ మార్చి 20 (ప్రజా జ్యోతి)** చారిత్రక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో "శ్రీ పరాభవ" నామ సంవత్సర ఉగాది సందర్భంగా నిర్వహిస్తున్న వసంత నవరాత్ర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మార్చి 19న ప్రారంభమైన ఈ ఉత్సవాలు మార్చి 27 వరకు జరగనున్నాయి.వసంత నవరాత్రుల్లో భాగంగా రెండో రోజు కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం అనంతరం అమ్మవారికి లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో, అర్చకులు శ్రీ వెంకటనాగరాజ శర్మలు, వేద విద్యార్థులచే నిర్వ హించబడింది. లక్ష పుష్పార్చనకు వరంగల్‌కు చెందిన ప్రముఖ వ్యాపారి సురినేని నవీన్‌రావు, నీరజ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. శుక్రవారం కావడంతో ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చి అమ్మవారి దర్శనం పొందారు. వసంత నవరాత్రుల్లో నిర్వహించే లక్ష పుష్పార్చనను భక్తులు దర్శించుకుని అమ్మవారి అనుగ్రహం పొందాలని కార్య నిర్వహణాధికారి రామల సునీత తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, శ్రీమతి గాండ్ల స్రవంతి, పాలడుగుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు అని రామల సునీత,కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

## బిఆర్ఎస్ నాయకులు పరామర్శ






**పరకాల, మార్చి 20, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపాలిటీ మల్లారెడ్డిపల్లి ప్రాంతంలో రెండు కుటుంబాల్లో విషాదం నెలకొంది. 17వ వార్డుకు చెందిన బుస రవి తండ్రి బుస ఐలన్న గురువారం మృతి చెందగా, అదే ప్రాంతానికి చెందిన గుర్రం కిషన్ తల్లి గుర్రం పుష్ప శుక్రవారం తెల్లవారుజామున హఠాత్తుగా మరణించారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శనిగరపు రజని నవీన్, 18వ వార్డు కౌన్సిలర్ రేగురి కరుణ విజయపాల్ రెడ్డి తదితర నాయకులు మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోటం భద్రయ్య, ఎం.డి. అల్తాఫ్, సుజయ్ రానా, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నక్క చిరంజీవి, తోట రవీందర్, పల్లెబోయిన రంజిత్, రాయబారపు అనిల్, చెట్టి ఏసుదాసు, దామ శివ, ఒంటేరు రాజకుమార్, కనుకుంట్ల రాజేష్, మహిళా నాయకురాలు ఎం.డి. షాహిన్, బండారి కోమల, కనుకుంట్ల లక్ష్మి తదితరులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హామీలను మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం



**శాయంపేట మార్చి 20 ప్రజాజ్యోతి :** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మర్చిపోయిందంటూ బహుజన సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపెల్లి విజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజా సంక్షేమం కోసం మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తామని నమ్మబలికి గెలిచిన తర్వాత హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ మాటలతోనే పబ్బం గడుపుతుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు 6 గ్యారంటీలు ఇచ్చిందని అందులో ఒక ఫ్రీ బస్ తప్ప ఏ ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు జరగలేదని వాపోయారు. 6 గ్యారంటీలలో రాజీవ్ యువ వికాసం, చేయూత, రైతు భరోసా ప్రతి పేద మహిళకు 2500 రూపాయలు, భూమిలేని మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు నిరుద్యోగ భృతి వంటి అనేక పథకాలు అమలు చేయకుండా కాలం గడుపుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపుగా మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ప్రజా సమస్యల పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. నిరుద్యోగ యువకులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు కూడా జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకుండా నిరుద్యోగులను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలో అభివృద్ధి కరువైందని ప్రతి గ్రామం కూడా సమస్యల తో కొట్టుమిట్టాడుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా మేల్కొని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే విధంగా చొరవ తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు మారపెల్లి సుధాకర్,రాజు. మల్లేష్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ప్రజలను నయ వంచన చేసిన రాష్ట్ర వార్షిక బడ్జెట్

- **ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనుకబడిన వర్గాలను పేదరిక నిర్మూలనకు దోహదపడే అన్ని రంగాలకు రాష్ట్ర వార్షిక బడ్జెట్లో నామమంత్రపు కేటాయింపులు చేసి నిరుపేద ప్రజలను నయవంచన చేసింది. ఈ ప్రభుత్వమని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు బొంకూరి రాజు ఒక ప్రకటన ద్వారా విమర్శించారు. సామాజిక న్యాయానికి పేదరిక నిర్మూలనకు దోహదం చేసే విద్య వైద్య రంగాల సమగ్ర అభివృద్ధికి కలిపి కనీసం మొత్తం బడ్జెట్లో 30% కేటాయించాల్సి ఉండగా విద్యారంగానికి 8.2 శాతం నిధులు కేటాయించి అత్యంత దారుణంగా వైద్య రంగానికి కేవలం 4.2 నామమంత్రపు నిధులు కేటాయించి ప్రభుత్వ విద్య వైద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యవస్థను పెంచి పోషిస్తూ నిరుపేద వర్గాలకు అన్యాయం చేస్తుంది. ఈ ప్రభుత్వమని విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేస్తానని చెప్పి బీసీ ప్రజలను నయవంచన చేసి మొండి చేయి చూపించింది ఈ బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ శాఖలకు నామమంత్రపు కేటాయింపులు మాత్రమే చేసింది పశువు సంవర్ధశాఖకు ప్రతి ఏటా బడ్జెట్లో కొత్త విధిస్తూ పాడి రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. రైతు కూలీలకు సన్నకారు రైతులకు ప్రతి ఏటా ఇస్తానన్న ఆర్థిక చేయూతకు మొండి చేయి చూపించారు. ఈ బడ్జెట్లో అసంఘటిత కార్మికుల సంక్షేమానికి నిరుపేదలకు పౌష్టికాహారాన్ని అందించడం కోసం ఆహార భద్రత పథకానికి ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం విచారకరమన్నారు. ప్రతి సంవత్సరం బలహీనవర్గాల శాఖలకు నామమంత్రం కేటాయించిన బడ్జెట్ పక్కదారి పట్టించి పేద వర్గాల ప్రజలను నయవంచన చేస్తున్నాయి ఈ ప్రభుత్వాలు కార్పొరేట్ వ్యవస్థకు కొమ్ముకాసే విధంగా కాకుండా పేద అణగారిన వర్గాల అభ్యున్నతికి ఉపయోగపడే విధంగా సమగ్ర దృష్టి సారించాలని ఈ ప్రభుత్వాన్ని బొంకూరి రాజు కోరారు.

## నూతన ఇందిరమ్మ గృహాలకు శంకుస్థాపన

- **ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల ఇన్చార్జి పొన్నం అనూప్**



**ఎల్కతుర్తి మార్చ్ 20 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలనలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మండల ఇన్చార్జి పొన్నం అనూఫ్ అన్నారు. శుక్రవారం దండేపల్లి ఎల్కతుర్తి గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు గృహప్రవేశం కార్యక్రమాలు నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను అభినందించిన పొన్నం అనూఫ్, పేదల సొంతిల్లు కలను నిజం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందు ఉంటదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం గోపాల్పూర్ గ్రామంలో ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించిన కుటుంబాన్ని అలాగే మట్టి గోడ కూలి మృతిచెందిన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం గ్రామీణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని రానున్న రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ముప్పు మహేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, మాజీ అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి గుడెల్లి నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బుల్లెపోగు రమేష్ బాబు, రావుల రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోడిశాల రాజయ్య గౌడ్, బాబురావు, కోరే పున్నం చందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గొడిశాల నరేష్ గౌడ్, యువజన నాయకులు మంద సుమన్ గౌడ్, శనిగరపు సాహూ, పంజాల అభిలాష్, ప్రణీత్ గౌడ్, గొడిశాల అర్జున్ గౌడ్, కడారి సురేందర్, మారపాక సందీప్, పాక రమేష్మణి కిరణ్ గౌడ్, అంచనగిరి వెంకటరమణ, మైస శ్రీకాంత్, మైస ప్రశాంత్, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాక గ్రామంలో క్రషర్లు వద్దు, రైతుల నిరసన

**శాయంపేట మార్చి 20 ప్రజా జ్యోతి :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో అనుమతి లేని స్టోన్ క్రషర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి, నల్లరాయి క్వారీలకు అనుబంధంగా క్రషర్లు ఏర్పాటు చేసుకొని భారీగా లాభాలు ఆర్జిస్తున్న మైనింగ్ మాఫియా ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల బినామీల పేర్లతో అనుమతి లేకుండానే స్టోన్ క్రషర్లను ఏర్పాటు చేస్తున్నారు. పైగా కనీస నిబంధనలు పాటించకపోవడంతో పరిసరాల గ్రామాల ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారు. నిబంధనల ప్రకారం స్టోన్ క్రషర్లు, హాట్మిక్స్ ప్లాంట్ల ఏర్పాటు, నిర్వహణకు గనులు, ఈపీడీసీఎల్, కాలుష్య నియంత్రణ మండలి, రెవెన్యూ శాఖల, మండల అధికారులను, గ్రామ శాఖ ప్రతినిధిని అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. కానీ జిల్లాలోని పలు మండలాల్లో ఎటువంటి అనుమతులు లేకుండా స్టోన్ క్రషర్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. అయినాసరే గనుల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో క్రషర్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.

జిల్లాలో శాయంపేట గనుల శాఖ డివిజన్ల పరిధిలో 13 నల్లరాయి క్వారీలకు అనుమతి ఉండగా ప్రస్తుతం గనుల శాఖ రికార్డుల ప్రకారం 57 క్వారీలు నడుస్తున్నాయి. కొన్ని క్వారీలకు అనుబంధంగా క్రషర్లు నడుపుతున్నారు. అత్యధిక స్టోన్ క్రషర్లు శాయంపేట మండలంలోని పత్తిపాక మాందారి పేట గ్రామాల్లో ఉన్నాయి. శాయంపేట డివిజన్ పరిధిలో మందారి పేట, సింగారం, అలాగే కొత్తగట్టు ఆత్మకూర్ మండలాల్లో కూడా పెద్ద సంఖ్యలో క్రషర్లు నడుస్తున్నాయి.



వివిధ శాఖల నుంచి అన్ని రకాల అనుమతులు పొందిన స్టోన్ క్రషర్లు శాయంపేట మండల పరిధిలో తొమ్మిది మాత్రమే ఉండగా, ఎటువంటి అనుమతులు పొందకుండా అనధికారికంగా నడుస్తున్న స్టోన్ క్రషర్లు మరో 20 వరకు ఉంటాయి. అనుమతి లేని క్రషర్లను గతంలో అధికారులు మూయించినప్పటికీ స్థానిక నేతలు "మధ్యవర్తులుగా' ఉండి వాటిని తెరిపించారు.

### "1250 కు పైగా స్టోన్, గ్రానైట్ క్వారీలు"

ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్వారీల అనుమతులున్నవి సుమారు 1250కి పైగా ఉండగా, ఎలాంటి అనుమతులు పొందకుండా నిర్వహిస్తున్న క్వారీలు 430 వరకు, అనుమతులను రద్దు చేసినా తవ్వకాలు సాగిస్తున్నవి సుమారు 250 వరకు ఉంటాయని తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో ధర్మసాగర్, కాజీపేట, ఐనవోలు, హసన్పర్తి, ఎల్కతుర్తి, శాయంపేట, ఆత్మకూర్, మల్లంపల్లి, మహబూబాబాద్, నెల్లికుదురు, డోర్నకల్, కురవి, కొడకండ్ల, తొర్రూరు, కేసముద్రం, జనగామ, వరంగల్ జిల్లా నెక్కొండ మండలాల్లో క్వారీలున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ట్యాన్బ్లూ, సర్ఫ్‌గ్రీన్ రకాలు ఎక్కువగా లభ్యమవుతున్నాయి. వందలాది హెక్టార్లలో గనులు వ్యాపించి ఉన్నాయి. చాలా వరకు బ్లాక్ గ్రానైట్ నిల్వలు ఉండటం, దానికి మంచి డిమాండ్ ఉండటంతో వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ క్వారీలకు అనుబంధంగా వరంగల్ అర్బన్ జిల్లాలో 70వరకు పాలిషింగ్ యూనిట్లు ఉన్నాయి. క్వారీల నుంచి రోజూ వందల సంఖ్యలో లారీల్లో స్థానికంగా ఉన్న పాలిషింగ్, కటింగ్ యూనిట్లకు గ్రానైట్ ముడి రాయిని తరలిస్తున్నారు. అలాగే పొరుగున ఉన్న ఖమ్మం, ఆంధ్ర ప్రదేశ్‌లోని కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం ఓడరేవులకు కూడా చేరుస్తుంటారు. అక్కడి నుంచి చైనా, జపాన్, ఇండోనేషియా, రష్యా, దుబాయ్ తదితర దేశాలకు తరలించి విక్రయిస్తుంటారు.

మరోవైపు ఒక క్రషర్‌కు అనుమతి తీసుకొని, రెండు మూడు చోట్ల క్రషర్లు ఏర్పాటు చేసుకొని ఒకే బిల్లుతో కంకర, బేబీ చిప్స్ రవాణా చేస్తున్నారు. మరికొంతమంది స్టోన్ క్రషర్ ఏర్పాటుకు ఒకచోట అనుమతి తీసుకొని, మరోచోట క్రషర్ ఏర్పాటు చేస్తున్నారు.శాయఃపేట మండలం పత్తిపాక గ్రామ పరిధిలోని వ్యవసాయ చేసి పరిసరాల్లో ఈ తరహా స్టోన్ క్రషర్లు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై గతంలో అనేక ఫిర్యాదులు అందినా కనీసం విచారణ కూడా జరిగిన దాఖలాలు లేవు.పత్తిపాక గుట్టల పరిసరాల్లో అనుమతి లేని క్రషర్ల నిర్వాహకులు పక్కనే ఉన్న ప్రభుత్వ భూముల్లో కంకర, రోడ్డు మెటల్, బేబీ చిప్స్ వంటివి భారీ మొత్తంలో నిల్వవ చేస్తున్నారు. ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి పత్తిపాకకు సరిహద్దులో చెరువు భూమిని ఆక్రమించి వ్యవసాయ భూములలో క్రషర్ ఏర్పాటు చేశారు. అనధికార స్టోన్ క్రషర్ల వల్ల ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం సమకూరడం లేదు. పైగా జనావాసాలు, తాగు నీటి వనరులు కాలుష్యబారిన పడుతున్నాయి. పత్తిపాక,పరిసరాల్లోని కొందరు క్రషర్ బుగ్గి వల్ల శాసకోశ సంబంధిత వ్యాధులబారిన పడుతున్నామని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేకుండా నిర్వహిస్తున్న స్టోన్ క్రషర్లపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ఉపసర్పంచి తుడుం రాజు,వార్డు మెంబర్లు వార్డు మెంబర్లు నాలికె వీర ప్రతాప్, పోతుగంటి ప్రమీల సారయ్య, గజ్జి రాజు, అంకేశ్వరపు సాయి లక్ష్మి, కొడిమాల మహేందర్, గజ్జి రమేష్, గడ్డమీది హారతి కర్ణాకర్, చిట్టి రెడ్డి పద్మ జంగారెడ్డి, ఐరబోయిన స్వప్న రాజు, కందగట్ల ప్రవీణ్ కుమార్, తుడుం స్రవంతి రాజు రైతులు,ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.బిఆర్ఎస్ గ్రామ నాయకులు తుడుము వెంకటేష్, అంకేశ్వరపు మొగిలి, రైతులు పల్లెబోయిన రామరాజు, పల్లెబోయిన భాస్కర్, పల్లెబోయిన రవి, పల్లెబోయిన సుధాకర్, గాజ కిష్టయ్య, పల్లెబోయిన కిషోర్, పెద్దమనిషి రాజయ్య, ఐరబోయిన రాజు, తుడుం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్‌లో వార్షిక క్రీడోత్సవం




**హసన్పర్తి, మార్చి–20 (ప్రజాజ్యోతి):** కాకతీయ సాంకేతిక విజ్ఞాన సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో ముప్పై ఏడవ వార్షిక క్రీడోత్సవం ఈ నెల 24న సంస్థ క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హైదరాబాద్‌కు చెందిన మాజీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పి. మనోజ్ కుమార్ హాజరుకానున్నారు.క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యుడు, సంస్థ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అధ్యక్షత వహించనుండగా, సంస్థ కోశాధికారి పి. నారాయణరెడ్డి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, సంస్థ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి, పరిపాలనా అధికారి ప్రొఫెసర్ పి. రమేష్‌రెడ్డి, శారీరక విద్య విభాగాధిపతి డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, ప్రజాసంబంధాల అధికారి డాక్టర్ డి. ప్రభాకరాచారి తదితరులు పాల్గొననున్నారు. సుమారు రెండు వేల మంది విద్యార్థులు క్రీడోత్సవంలో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ తనిఖీ,



**శాయంపేట మార్చి 20 ప్రజాజ్యోతి :** మండలంలోని పత్తిపాక గ్రామ శివారులో నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర స్టోన్ క్రషర్ ను పొల్యూషన్ ఏ ఈ సుభాష్ శుక్రవారం తనిఖీ చేశారు. క్రషర్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. దుమ్ము ధూళి లేవకుండా నీటిని ఎప్పటికప్పుడు స్ప్రే చేయకుండా క్రషర్ యజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారనే విషయాన్ని గ్రహించారు. అనంతరం గ్రామంలో క్రషర్, డాంబర్ ప్లాంట్ వల్ల వచ్చే అనర్థాలను అడిగి తెలుసుకున్నారు. డాంబర్ ప్లాంటు నుండి వచ్చే దుర్వాసన వల్ల శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఏఈకి తెలిపారు. క్రషర్ నుంచి వచ్చే పెద్ద పెద్ద శబ్దాల వల్ల ఇండ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయని ఏఈ దృష్టికి తీసుకొచ్చారు. డాంబర్ ప్లాంట్ వాసన దుర్వాసన వస్తున్నదని వృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఏఈ స్పందిస్తూ క్రషర్ డాంబర్ ప్లాంట్ వల్ల ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను పై అధికారులకు తెలియజేశారు. వారి వెంట ఉపసర్పంచ్ తుడుం రాజు, వార్డ్ మెంబర్లు ప్రతాప్, రమేష్, రాజు, మహేందర్, సాయి లక్ష్మి, స్వప్న , హారతి, చిట్టి రెడ్డి పద్మ, కందగట్ల ప్రవీణ్, స్రవంతి, రైతులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

- **రూపాయలు 5 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టిన సర్పంచ్ గాలి చేరాలు యాదవ్**



**సంగెం,మార్చి20(ప్రజాజ్యోతి):** మండలంలోని కొత్తగూడేం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(NREGS)నిధులతో గ్రామంలో శుక్రవారం రోజున గ్రామ సర్పంచ్ గాలి చేరాలు యాదవ్ నూతన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన సి.సి. రోడ్డు నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాలి చేరాలు యాదవ్ మాట్లాడుతూ..గ్రామస్తుల చిరకాల కోరిక మేరకు,రాకపోకలకు ఇబ్బంది లేకుండా సి.సి.రోడ్డును నిర్మిస్తున్నట్లు తెలిపారు.గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుంటూ,గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోళ్లేటి మాదవరెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్‌గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు,మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,గుమ్మడి హరిబాబు,కాగితాల జగన్నాధాచారి,అచ్చ నాగరాజు, గాంధీనగర్ సర్పంచ్ కోడూరి శ్రీనివాసరావు,గుంటూరుపల్లి ఉపసర్పంచ్ దండ నరేష్,కొత్తగూడెం గ్రామ ఉపసర్పంచ్ నానువాస రాజు,వార్డుసభ్యులు వాసం లక్ష్మీదేవి,పోషాల లక్ష్మీనారాయణ,హంస సంధ్యారాణ,బొంత బిక్షపతి,దడిగేలా అఖిలా,పోషాల గణేష్, నానుమాస రమాదేవి,మాజీ సర్పంచ్ ఎనబోతుల విజయ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎనబోతుల సదయ్య, మాజీ ఉపసర్పంచ్లు వీరేశం,నానుమాస రజిత,యూత్ ఉపాధ్యక్షుడు వాసం రాజు,బుత్ కమిటీ నెంబర్ తోట రాజామౌళి,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,యువత,తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ కానుకలు అందజేసిన సర్పంచ్ సునీత రమేష్



**హసన్‌పర్తి,మార్చి-20(ప్రజాజ్యోతి ):**ముస్లిం సోదరుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని సీతానాగారం గ్రామ సర్పంచ్ కూకట్ల సునిత రమేష్‌యాదవ్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కానుకలను అందజేస్తోందని చెప్పారు.శుక్రవారం సీతానాగారం గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యుడు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు.ఉపవాస దీక్ష ద్వారా మనిషిలో నియంత్రణ, పరస్పర గౌరవం, సోదరభావం పెరుగుతాయని తెలిపారు. సమాజంలో అన్ని మతాల వారు ఐక్యతతో, పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని రంజాన్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడుతూ అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీయే సాధ్యమని పేర్కొన్నారు. శాసనసభ్యుడి నాయకత్వంలో గ్రామంలోని ప్రతి ముస్లిం కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కూకట్ల రమేష్‌యాదవ్, ఉప సర్పంచ్ భరత్ రెడ్డి, వార్డు సభ్యులు శ్రీరాములు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి

- **ఎన్నికల లో ఉద్యోగ - కార్మిక వర్గానికి ఇచ్చినా హామీలు నీటి మూటలేనా ?**
- **బిఆర్టియు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**



**నర్సంపేట మార్చి 20 (ప్రజాజ్యోతి)** నర్సంపేట రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపారని బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఎన్నికల ముం దు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కార్మిక వర్గానికి అనేక హామీలు ఇచ్చిందని ఇచ్చి న హామీలు నెరవేరాలంటే బడ్జెట్లో నిధులు కేటాయింపు లేకుండా ఏ విధంగా నెరవేరుతాయి అని ప్రశ్నించారు. ఇప్పటికీ మూడు బడ్జెట్లు ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఉద్యోగ కార్మిక వర్గానికి నిధుల కేటాయింపు జరగలేదని ఆశలకు,అంగన్ వాడి లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు 18 వేల రూపాయల చొప్పున మధ్యాహ్న భోజన కార్మికులకు వివోఏలకు, ఆర్పిలకు 10,000 రూపాయల చొప్పున మున్సిపల్ కార్మికులకు ,కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులకు 24 వేల రూపాయల చొప్పున అసంఘటిత కార్మికుల సంక్షేమానికి సంక్షేమ బోర్డు ఆటో కార్మికులకు పదివేల రూపాయల భృతి ఇస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచిన బడ్జెట్ కేటాయింపులు లేకుండా వేతనాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు. కార్మికులు తమ వేతనాల కో సం సమ్మెలో జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

- **టీపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్**



**వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరానికి శనివారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయింపులు ఆశాజనకంగా లేవని టీపిటీఎఫ్ జిల్లా అధ్యక్షులు అశోక్ అన్నారు. శనివారం ఆయన రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన నిధులపై మాట్లాడుతూ మొత్తం బడ్జెట్ 3,24,234 కోట్లు కాగా అందులో విద్యకు కేవలం 26674 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది మొత్తం బడ్జెట్ లో 8.2 శాతం మాత్రమే. గత సంవత్సరం 7.6 శాతం కేటాయించగా ఈ సంవత్సరం పెరుగుదల కేవలం 0.6 శాతం మాత్రమే. విద్యారంగం అభివృద్ధికి ఈ నిధులు ఏ మాత్రం సరిపోవు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవాల్సిన పీఆర్సీ, డి ఏ ల గురించి ప్రస్తావన లేకపోవడం విచారకరం. ఈ హెచ్ ఎస్ అమలు విషయాన్ని, విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము. రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కానీ కొన్ని ఎంపిక చేసిన పాఠశాల లను మాత్రమే అభివృద్ధి చేస్తాం అనడం వివక్షా పూరితం. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పెట్టిన విధంగా విద్యకు 15 శాతం నిధులయినా కేటాయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## విద్యార్థులు చదువులో రాజీ పడొద్దు ఎంచుకున్న లక్ష్యం దిశగా కృషి

- **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 20 ( ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువులో రాజీ పడొద్దని, ఎంచుకున్న లక్ష్యాల దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. శుక్రవారం, జిల్లా కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, మూత్రశాలలను పరిశీలించి, విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాలలో కల్పిస్తోన్న మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. తరగతి గదులు, కంప్యూటర్ విద్య, విద్యార్థుల హాజరు వంటి అంశాలను పర్యవేక్షించి, పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు బోధన విధానం, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్ వంటి విషయాల్లో విద్యార్థుల ప్రగతిని పరీక్షించి, 9 వ తరగతి విద్యార్థులకు గణితంలోని పలు అంశాలపై సులభమైన పద్ధతి ద్వారా కలెక్టర్ విద్యార్థులకు బోధించారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా వార్షిక పరీక్షల దృష్ట్యా రివిజన్ తరగతులను పక్కాగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో పరిశుభ్రత, తాగునీటి వసతులపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో సమావేశమై బోధనలో నాణ్యత పెంచాలని, ప్రతి సబ్జెక్టులో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 9వ తరగతి విద్యార్థులకు గణితంలో మౌలిక అంశాలు పట్ల స్పష్టత కల్పించాలని, పాఠశాలలో ఎన్సీసీ కార్యక్రమాలు చేపట్టి, విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికంగా చేయూతను అందించిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

- **యాకూబ్ షా వలి చికెన్ సెంటర్ ను ప్రారంభించిన ఎస్ఆర్ఆర్**

**రాయపర్తి మార్చి 20 ప్రజా జ్యోతి**రాయపర్తి మండలం కొండాపురం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా యూత్ నాయకులు ఎండీ రియాజు నిరుపేద కుటుంబనికి చెందడం తో, జీవన ఉపాధిలో కల్పనలో భాగంగా తనకు సహాయం కావాలని కోరగా తక్షణమే స్పందించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20,000 రూపాయలు ఆర్థిక సహాయం తో యకూబ్ శావలి చికెన్ సెంటర్' ఏర్పాటు చేయగా, శుక్రవారం రిబ్బన్ కట్ చేసి చికెన్ సెంటర్ ను ప్రారంభించినా ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. గ్రామస్తులు బి ఆర్ ఏస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హై స్కూల్ మెడికో విద్యార్థులకు ఘన సన్మానం

**నర్సంపేట మార్చి 20 (ప్రజా జ్యోతి )**నర్సంపేట 2022-2023 విజ్డమ్ స్కూల్లో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఇద్దరు విద్యార్థినిలు 2025 నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్ లో సీట్లు సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. శరదృతి ఉత్తమ ర్యాంకును సాధించి కాకతీయ మెడికల్ కాలేజీ వరంగల్ లో, ముత్తినేని అంకిత ఆదిలాబాద్ లోని రిమ్స్ కాలేజీలో ప్రవేశాలు పొందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే క్రమశిక్షణను కలిగి తల్లిదండ్రుల పట్ల అభిమానం, ఉపాధ్యాయుల పట్ల గౌరవం తో విద్యను ఆర్జించినప్పుడే అనుకున్న ఫలితాలు సాధిస్తారని, దీనికి నిదర్శనమే మా ఈ విద్యార్థుల ఫలితాలని తెలుపుతూ ఎంబిబిఎస్ లో ప్రవేశాలు పొందిన విద్యార్థులను అభినందించారు. చాలినంత సన్నాహం పైనే విజయం ఆధారపడి ఉంటుందని అది లేనట్లయితే అపజయం తధ్యమని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్ గారు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో తమ కన్న తల్లిదండ్రుల, గురువుల మాటలు వింటూ తమ ప్రతిభను సానబెట్టుకుంటూ, క్రమక్రమంగా అభివృద్ధి చెందాలని తద్వారా తాము కోరుకున్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. మెడికో విద్యార్థిని శరదృతి మాట్లాడుతూ నర్సరీ నుండి 10వ తరగతి వరకు తాను ఈ పాఠశాలలోనే చదువుకున్నానని తనకోసం అనునిత్యం పాటుపడిన తల్లిదండ్రులకు, వెన్నంటి ఉండి ప్రోత్సహించిన గురువులకు సదా రుణపడి ఉంటానని, వైద్య వృత్తిలో రాణించి పేదవారికి సేవ చేస్తానని తెలియజేశారు. మరో మెడికో అంకిత మాట్లాడుతూ ఏకాగ్రతతో చదివితే ఫలితాలు వాటంతటవే వస్తాయని, విద్యార్థులు మొబైల్ ఫోన్ లకు, టీవీలకు దూరమై పుస్తకాల వైపు మన మనసును కేంద్రీకరించినప్పుడే అనుకున్న గమ్యం సాధిస్తారని, తన విజయ రహస్యం ఇదేనని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడు తూ విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉంటూ, సక్రమ మార్గంలో పయనిస్తూ తమ కన్న తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, తమ పిల్లల ద్వారా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, ఇన్చార్జి హారిక, మెడికో విద్యార్థినిలు శరదృతి, హారిక, అంకిత, తల్లిదండ్రులు భీమ్ సింగ్, సోమేశ్వర్,ఉపాధ్యాయులు వీరభద్రయ్య,రాము, ఇలియాస్, శివరాజ్, కుమార్, రఘుపతి రెడ్డి, ఎల్ రవీందర్, బి రవీందర్, సుమన్, మధు, మంజుల, శ్రీలత, ఆదిత్య లు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలనకు విస్తృత చర్యలు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 20 ( ప్రజాజ్యోతి ):** క్షయవ్యాధి నివారణ పైన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ఈనెల 24న ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా చేపట్టాలిసిన కార్యక్రమాల గురించి సంబంధిత అధికారులతో శుక్రవారం మినీ కాన్ఫరెన్స్ హల్ లో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయవ్యాధి నియంత్రణలో ముందస్తు గుర్తింపు, స్క్రీనింగ్, ప్రజల్లో అవగాహన పెంపు పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. మొదటగా అధిక జనాభా గల ప్రాంతంలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. లక్షణాలు ఉన్న వారిని వెంటనే గుర్తించి ఎన్ఏఏటీ, మైక్రోస్కోపీ, ఎక్స్–రే ద్వారా నిర్ధారణకు పంపాలని అధికారులకు సూచించారు. డయాబెటిస్, పోషకాహార లోపం, వృద్ధులు ఇతర సహవ్యాధులు ఉన్నవారిని ప్రాధాన్యంగా స్క్రీనింగ్ చేయాలని, అన్ని కేసులను నిక్షయ్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. శాఖల మధ్య సమన్వయం పెంచి కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని గుర్తించిన టిబి రోగులకు తక్షణ చికిత్స అందించాలన్నారు. టిబి నివారణకు ముందస్తు గుర్తింపు, వ్యక్తిగత పరిశుభ్రత, బిసిజి టీకా టీబి లక్షణాలపై (దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు) ప్రజల్లో అవగాహన పెంపు చేయాలని సూచించారు. జిల్లాలో అధిక ప్రమాదం ఉన్న 44 గ్రామాలు గుర్తించడం జరిగిందని,ఆ గ్రామాల్లో సమగ్ర స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు, బిఈ కార్యక్రమంలో ప్రజలందరికీ ఎక్స్–రే, స్పుటమ్ పరీక్షలు, హీమోగ్లోబిన్ (హెచ్ బి) పరీక్షలు చేయనున్నట్లు ఎన్ టి ఈ పి ప్రోగ్రాం అధికారి డాక్టర్ అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వ టిబి ముక్త భారత్ అభియాన్ 2.0 లక్ష్యాలకు అనుగుణంగా కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ మల్లిఖార్జున రావు, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి డాక్టర్ రాజలింగం, జిల్లా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ నరేంద్ర శర్మ, ప్రోగ్రాం అధికారులు, ఐఎంఏ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్‌లో దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పాసులపై గందరగోళం

- నవతెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ అజీమ్



**వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లాలో దివ్యాంగులు ట్రైన్ రాయితీ పాసులు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నవతెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. అజీమ్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నగరంలోని పాపయ్యపేట చమన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో దివ్యాంగులకు ట్రైన్ రాయితీ పాసులు ఎంజీఎం ఆసుపత్రిలో జారీ చేసేవారని తెలిపారు. అయితే అక్కడ జరిగిన అవకతవకల కారణంగా రైల్వే అధికారులు ఆ పాసులను చెల్లనివిగా ప్రకటించారని చెప్పారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, డీడబ్ల్యూఓ కార్యాలయం ద్వారా పాసులు తీసుకుని ఎంజీఎం ఆర్ఎంఓల సంతకాలతో ఇవ్వాలని ఆదేశించారని తెలిపారు. కొంతకాలం ఈ విధానం అమలైనప్పటికీ, ప్రస్తుతం ఆర్ఎంఓలు సంతకాలు చేయకపోవడం, డీడబ్ల్యూఓ కార్యాలయం కూడా పాసులు స్వీకరించకపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందన్నారు. 60 శాతం పైగా వికలాంగత్వం ఉన్న వారు స్వయంగా ఎంజీఎం ఆసుపత్రిలోని మొదటి అంతస్తులో ఉన్న ఆర్ఎంఓలను కలవడం కష్టసాధ్యమని, సరైన సమయంలో అధికారులు అందుబాటులో ఉండకపోవడం వల్ల మరింత ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే (పి హెచ్ సి) పాసులు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ, డీఎంహెచ్ఓ నుంచి ఇప్పటివరకు స్పందన లేదని విమర్శించారు. మాన్యువల్ పాస్ లేకుండా ఆన్‌లైన్ పాస్ రాకపోవడంతో దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎం.డి. అజీమ్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై సతీష్, బత్తిని రాజు, మండల వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట మార్చి 20,( ప్రజా జ్యోతి )** నర్సంపేట మార్కెట్ యార్డ్‌లో తెలంగాణ మార్క్‌ఫెడ్ నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన మొక్కజొన్నకు సరైన ధర లభించేలా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించడంతో పాటు తేమ శాతం, నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.మొక్కజొన్నలో తేమ శాతం (మాయిశ్చర్) 14 శాతానికి మించకుండా ఉండాలని తెలిపారు.క్వింటాల్‌కు రూ. 2400 ధర ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని సూచించారు. రైతులకు సమయానికి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.మార్కెట్ యార్డ్‌లో తాగునీరు, విశ్రాంతి సదుపాయాలు, షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించి రైతులకు అనుకూల వాతావరణం ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, డిసిఓ నీరజ, డిఎం మార్క్ ఫెడ్ రంజిత్ రెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రవి చంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి.
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ఏటూర్ నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి** సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలనిజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఏటూరు నాగారం లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సామాజిక ఆరోగ్య కేంద్రం లోని గదులను, వార్డులను, అటెండెన్స్ రిజిస్టర్ ను, లాబ్, మెడికల్ స్టార్ గది, లేబర్ రూమ్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అదేవిధంగా వార్డులలో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు హెచ్పీవీ వ్యాక్సిన్ వేసుకోవాలని గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇది ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటివరకు హెచ్ పి వి వ్యాక్సినేషన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమందికి ఇవ్వడం జరిగిందని, వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని,నిత్యం రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని,సామాజిక ఆరోగ్య కేంద్రంలో రిపేర్లు గాని ఇతర పనులు ఏమైనా ఉన్నట్లయితే అంచనా వేసి ములుగు జిల్లా కార్యాలయానికి పంపించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని వివిధ దశలలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లను పరిశీలించి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చూడాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్ ఫర్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జగదీశ్వర్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, ఏటూరు నాగారం సర్పంచ్ శ్రీలత, ప్రజా ప్రతినిధులు, ఇతర ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థినికి ఆర్థిక సహాయం సైకిల్, బియ్యం పంపిణీ



**ఏటూర్ నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థికంగా బలహీన స్థితిలో ఉన్న ఒక పేద విద్యార్థినికి సైకిల్‌తో పాటు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. అలాగే పాఠశాలలోని ఇతర విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు పంపిణీ చేసి వారికి విద్యాపట్ల ప్రోత్సాహం కల్పించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఉపాధ్యాయుడు సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి హాజరై విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొని ఉపాధ్యాయుడు సతీష్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు. విద్యార్థులకు అవసరమైన సహాయం అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు. గికురు భాగ్య. రామన్న గూడెం సర్పంచ్ యూత్ నాయకులు గద్దల నవీన్. గంపల శివకుమార్. ఉపాధ్యాయులు పెద్దలు పాల్గొన్నారు.

## కేశఖండన మహోత్సవంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి మార్చి 20 ప్రజా జ్యోతి** చిన్నమంగ్య తండా గ్రామంలోసిగ్నేచర్ జర్నలిస్ట్ ఉపేందర్ సింగ్ కుమార్తె మహేశ్వరీ, కుమారుడు నిహన్ కేశఖండన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, కోలా సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం భూమి కేటాయించాలని కలెక్టర్ కు వినతి

- డిసిసి అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంల కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కార్యాలయం లేక ఇబ్బందిగా ఉందని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి రెండు ఎకరాల భూమి కేటాయించాలని జిల్లా కలెక్టర్ దివాకరకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు పొడాలఓంప్రకాష్, కేశెట్టి నవీన్,సిలువేరు సాంబయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయుసి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, సీనియర్ నాయకులు గుంటొజు శంకరాచారి, సంజీవ,గుగ్గిళ్ళ సుజన్, గూడెపు రాకేష్,కిషోర్, మహిళా నాయకులు రాధిక, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరి బ్రహ్మచారికి ఉగాది పురస్కారం



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 20** గణపురం మండలంలోని రంగారావు పల్లె గ్రామానికి చెందిన గాయకుడు రచయిత కందుకూరి బ్రహ్మచారికి శ్రీ వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర ఉత్తమ గీతా గాయక్ పురస్కారాన్ని అందుకున్నారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త గౌడ్ ల చేతులమీదుగా ఈ పురస్కారాన్ని బ్రహ్మచారి అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడం పట్ల బ్రహ్మచారి హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ని కలిసిన ఆంజతా యూత్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 20** నూతన సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ని కలిసి శాలువాతో సన్మానం చేసిన ఆంజతా యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో అజంతా యూత్ అధ్యక్షుడు మిట్టపల్లి అరవింద్ మాట్లాడుతూ తన గ్రామంలో జరిగే ప్రతి ఒక్క పనిలో గ్రామ అభివృద్ధి, యువత చేడు అలవాట్లుకి బానిస కాకుండా చూడాలి అని నూతన సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ గారిని కోరారు జరి ఈ కార్యక్రమంలో బస్వరాజుపల్లి సర్పంచ్ చింతకుట్ల సునీత –శ్రీనివాస్ అజంతా యూత్ మిట్టపల్లి అశోక్,కన్నూరి రంజిత్,మట్టెవాడ హరీశ్,కుక్కమూడి కుమార్ మిట్టపల్లి కళ్యాణ్,బోచ్చు చందు, మిట్టపల్లి హరిక్రిష్ణ,బట్టు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంద గ్రామంలో ఘనంగా రంజాన్ ఇఫ్తార్ విందు

- తోఫా కిట్ల పంపిణీ.



**వర్ధన్నపేట మార్చి 20, ప్రజా జ్యోతి** వర్ధన్నపేట మండలం, ఇల్లంద గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందు మరియు తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహమ్మద్ ఇబ్రహీం అలియాస్ చోటే ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశానుసారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ యాదవ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడిన నాయకులు, రంజాన్ పండుగ ఐక్యత, పవిత్రత, సమానత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, తాజా బడ్జెట్‌లో కూడా మైనార్టీలకు ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. ముస్లింలకు అండగా నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ముస్లింల రిజర్వేషన్లు కూడా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. ముస్లింలను ఎప్పుడూ కించపరచని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఎవరైనా ముస్లింలను అవమానిస్తే సహించబోమని, ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు కూడా అలాంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, స్థానిక ముస్లిం సోదరులు రఫిక్, ఖయ్యూం, లతీఫ్, యాకూబ్, మసూద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్రాల వార్డ్ సభ్యులు, గ్రామ అధ్యక్షుడు ఎద్దు రాజేంద్రప్రసాద్, గడ్డం సమ్మయ్య గౌడ్, మైదం బుచ్చిమల్లు, గుంటి కుమారస్వామి, జోగుల పరుశరాములు, ఎద్దు శ్రీనివాస్, మరుపట్ల సాయికుమార్, మల్లెపాక సాయిలు, ప్రవీణ్ కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గ్రామంలో సోదరభావాన్ని పెంపొందిస్తూ రంజాన్ పండుగను ఘనంగా జరిపిన సందర్భంగా నిలిచింది.

## దళితులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

- ధర్మ సమాజ్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు కరుణాకర్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ దళితులను మోసం చేస్తుందని ధర్మ సమాజ్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు కరుణాకర్ ఆరోపించారు.ఈమేరకు ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజల కోసం 450 హామీలు ఇచ్చిందని,దళితులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాజీవ్ యువ శక్తి పేరుతో నిరుద్యోగ యువతకు బిజినెస్ పెట్టుకొనుటకు అప్లికేషన్లను తీసుకోవడం జరిగిందని అన్నారు.ఇకనైనా మా జీవితాలు బాగుపడతాయని చెప్పి ఆశతో ఎదురు చూస్తున్న యువతకు నిరాశ ఎదురయిందని,ఆ దరఖాస్తులను గాలికివదిలేసి ప్రస్తుతం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్ల కోసం కొత్త దరఖాస్తులు చేయుటకు వెబ్ సైట్ ఓపెన్ చేయడం జరిగిందని తెలిపారు.ఆ వెబ్ సైట్ లో అగ్రికల్చర్,ట్రాన్స్పోర్ట్ మాత్రమే అప్లై చేయుటకు అవకాశం ఉందని,మీద కిరాణం షాపు,ఫోటో స్టూడియో,ఇంటర్నెట్, ఎలక్ట్రికల్ షాపు,లేడీస్ ఎంపోరియం,టైలరింగ్ షాపు తదితర షాపులు పెట్టుకోవ డానికి అవకాశం లేదని విమర్శించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా దళితులకు అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల స్కీం ఇస్తే దళితుల జీవితాలు బాగుపడతాయని హామీ ఇచ్చిందని,ఆ పథకం ఇవ్వడం లేదని, 60–70 లక్షల దళితుల ఓట్లు వేయించుకొని అధికారానికి వచ్చిన తర్వాత దళితుల పట్టించు కోవడం లేదని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంద్ స్కీం పెట్టి ఇవ్వకుండా మోసం చేసిందని,ఇలా అగ్రవర్ణాలు వెలమ,రెడ్లు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులను మోసం చేస్తున్నాయని అన్నారు. దళితులందరూ ఈ కాంగ్రెస్ బిఆర్ఎస్ బిజెపి పార్టీలకు ఎంపీటీసీ జడ్పీటీసీ ఎలక్షన్ లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ పార్టీ అయిన ధర్మ సమాజ్ పార్టీకి ఓటు వేసుకొని అగ్ర కుల పార్టీలను ఓడించాలని కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి


- 10 మంది అరెస్ట్



**ఏటూర్ నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండలంలో పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించి 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడి నిర్వహించగా పేకాట ఆడుతూ ఉన్న గగ్గూరి జ్యోతి బాబు, పానం నాగరాజు, గార గణపతి, బట్ట ముత్తయ్య, ఆకుల బిక్షపతి, ముప్పడి శివ, మాదరి నరేష్, సమతకారి వెంకటేష్, గడబోయిన సాయి చరణ్, రాందాస్ పోతురాజు లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9,600 నగదు మరియు 52 ప్లే కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అతి వేగం ప్రమాదకరం వాహనాలపై అతివేగంగా ప్రయాణించడం చాలా ప్రమాదకరమని నిర్లక్ష్యంగా. అతివేగంగా డ్రైవింగ్ చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అది వేగంగా ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న ద్విచక్ర వాహన యజమానులు సాయి కృష్ణ (ప్రగల్లపల్లి), వడం శ్రీనివాస్ (చర్ల), కమలేష్( రెడ్డిపల్లి )పై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో గుట్కా ప్యాకెట్ల పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు.




**చెన్నారావుపేట మార్చి 20(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో నిషిద్ధ గుట్కా, అంబర్ సిగరెట్లను విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులపై ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలో కొంతమంది కిరాణా మరియు టీ షాపుల ముసుగులో గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డికి నమ్మదగిన సమాచారం అందినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన ఎస్సై, తన సిబ్బందితో కలిసి ఆయా షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో టీ షాప్ నిర్వహిస్తున్న వ్యక్తితో పాటు, కిరాణా షాపు యజమాని వద్ద నిషిద్ధ గుట్కా ప్యాకెట్లు మరియు అంబర్ సిగరెట్లు లభ్యమయ్యాయి.వెంటనే అక్రమంగా నిల్వ ఉంచిన సరుకును పోలీసులు సీజ్ చేశారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు. నిషేధిత పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## కోటగుళ్లను సందర్శించిన బ్రెజిల్ దేశస్థుడు



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 20** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళను బ్రెజిల్ దేశానికి చెందిన ఇంగో శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ విశిష్టతను అర్చకులు జూలపల్లి నాగరాజు ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ శిల్ప సంపదను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు శిల్ప సంపద అద్భుతంగా ఉందని ఇంగో అన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు ఆయనకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

- అందరూ సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్ష
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 20 (ప్రజా జ్యోతి):** ఎంతో నిష్ఠతో... భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకొనే పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుభాకాంక్షలు తెలిపారు. అల్లాహ్ దీవెనలతో జిల్లా ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అని కలెక్టర్ పేర్కొన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని గుర్తు చేశారు. అల్లా కరుణ, దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగ వేళ అందరూ సోదరభావంతో మెలగాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

- ధర్మరావుపేట సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 20** గణపురం మండలంలోని ధర్మారావుపేట గ్రామమంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు సర్పంచ్ పూజారి రాజేందర్ గౌడ్ తెలిపారు. వేసవికాలం సందర్భంగా ప్రజల దాహర్తి తీర్చేందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో బోరు మోటర్లు వేయిస్తున్నట్లు సర్పంచి పూజారి రాజేందర్ గౌడ్ ఉపసర్పంచి గండు శ్రీనివాస్ లు తెలిపారు, వేసవికి ముందే అప్రమత్తమై నీటి సమస్య ఉన్న కాలనీల్లో బోర్లు వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మద్దె దేవేందర్,బేతి సుజాత రవీందర్ రెడ్డి,ఆరేందల లలిత,శంకరయ్య బాపని రాజయ్య,మాల వరలక్షి సాంబయ్య, గంపల కల్పన కుమారస్వామి,మాడ శంకరయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్ కె షఫీ కారోబార్ జి డి శివుడు పంప్ ఆపరేటర్ గందె శ్రీనివాసులు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు జీలుపరపు సాయిలు, రౌతు అశోక్, కేశెట్టి ప్రకాష్, ఆకుల రవీందరు ఆకుల రవి బొల్లం చిన్న మొగిలి రాజేందర్ రాజయ్య ఉరటి బెనికి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల సమీపంలో పొగాకు అమ్మకాలు... కఠిన చర్యలు తప్పవు!





**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి )** విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తుల అమ్మకాలను ఏ విధంగానూ సహించబోమని పర్వతగిరి ఎస్సై బి. ప్రవీణ్ స్పష్టం చేశారు. పర్వతగిరి ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో మండలంలోని అన్నారం గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న పాన్ షాపుల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. కేసులు నమోదు చేసిన వారిలో సుదర్శన్ (72), వెంకటేశ్వర్లు (50) ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం చట్ట విరుద్ధమని, అలాగే విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో పొగాకు విక్రయాలు నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

## 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను రెండు రోజుల్లో సమర్పించాలి : కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ కలెక్టరేట్ మార్చి 20 (ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో 99 రోజుల ప్రగతి ప్రణాళికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లైన్ డిపార్ట్ మెంట్ అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రతి శాఖ తమ 99 రోజుల యాక్షన్ ప్లాన్ ను రెండు రోజుల్లో సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేసుకుని అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా అమలు చేయాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా పరిశుభ్రత ఉండేలా చూడాలని మున్సిపల్ మరియు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఇరిగేషన్ పనుల్లో చెరువు కట్టలు, కాలువల ఇరువైపులా నీరు సులభంగా పారేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పరిసరాలు, వాష్ ఏరియాలు, టాయిలెట్లు, వాటర్ ట్యాంకులు పరిశుభ్రంగా ఉండేలా పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఎక్సైజ్ పోలీస్ శాఖలు ధూమపాన నిషేధం, డ్రగ్ నియంత్రణపై అవగాహన కల్పిస్తూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడానికి ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్లకు ఇరువైపులా కాషన్ బోర్డులు, బ్లాక్ స్పాట్స్, జీబ్రా లైన్స్ తదితర పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (ఎల్ బీ) వై.వి. గణేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

- పిచ్చుకలను ప్రకృతిలోకి విడిచిపెట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్ కలెక్టరేట్ మార్చి 20 (ప్రజా జ్యోతి):** ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిచ్చుకల సంరక్షణపై రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిచ్చుకలు పర్యావరణ సమతుల్యతకు సూచికలని, అవి జీవించాలంటే సహజ వాతావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని తెలిపారు. పట్టణీకరణ, కాలుష్యం కారణంగా పిచ్చుకల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను సంరక్షించాలని పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్ మాట్లాడుతూ, ఒకప్పుడు పిచ్చుకలు విస్తృతంగా కనిపించేవని, ప్రస్తుతం వాటి సంఖ్య తగ్గిపోవడం ఆందోళన కరమని అన్నారు. పిచ్చుకలు నివసించే ప్రాంతాలు కాలుష్యం తక్కువగా ఉన్నవని సూచిస్తూ, వాటి సంరక్షణ కోసం ఇళ్ల వద్ద నీటి పాత్రలు, గూళ్లు ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో అధికారులు కలిసి పిచ్చుకలను ప్రకృతిలోకి విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, జిల్లా అటవీ అధికారి అనుజ్ అగర్వాల్, జడ్పీ సీఈవో రామిరెడ్డి, అడిషనల్ డీసీపీ (ట్రాఫిక్) ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## పండుగపూట విషాదం: చెరువులో పడి ఆవు మృతి

- శోకసముద్రంలో రైతు కుటుంబం.
- మరణించిన ఆవు విలువ సుమారు రూ. 60,000 వేలకు పైగా ఉంటుందని, తెలిపిన రైతు కుటుంబం.
- ప్రభుత్వం తమనీ ఆదుకోవాలంటూ రోదిస్తున్న రైతు కుటుంబం.



**చెన్నారావుపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)** ఉగాది పర్వదినాన రైతు కుటుంబంలో తీరని విషాదం చోటుచేసుకుంది. వ్యవసాయ పనులకు చేదోడువాదోడుగా ఉంటూ, తమలో ఒకరిగా కలిసిపోయిన ఆవు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. ఈ హృదయవిదారక ఘటన వరంగల్ జిల్లా, చెన్నరావుపేట మండలం ఖాదర్‌పేట (గొల్లపల్లి) గ్రామంలో జరిగింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గొల్లపల్లి గ్రామానికి చెందిన రైతు బట్టమేకల రవి తండ్రి మల్లేష్, తమ పెంపుడు ఆవును నీటి కోసం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు తీసుకువెళ్లారు. అయితే, ఆవు ప్రమాదవశాత్తు చెరువులో పడిపోవడంతో మృతి చెందింది.కుటుంబ సభ్యులకు ఎంతో ఆత్మీయమైన ఆవు అకస్మాత్తుగా మరణించడంతో, ఆ కుటుంబం తీవ్ర శోకంలో మునిగిపోయింది.ఆదుకోవాలని వేడుకోలు మరణించిన ఆవు విలువ సుమారు రూ. 60,000 పైగా ఉంటుందని, తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇది తమకు తీరని నష్టమని రైతు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పనుల్లో తమకు అండగా ఉండే ఆవును కోల్పోవడం పండుగ పూట వారిని మరింత కృంగదీసింది. ఈ నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తమను మానవీయ దృక్పథంతో ఆదుకోవాలని రవి, ఇతర కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

# మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరం

- అలాంటి వారిపై చట్టరీత్య కఠిన చర్యలు
- మట్టెవాడ ఎస్.హెచ్.ఓ ఎన్ కరుణాకర్ రావు



**వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి):** మైనర్ విద్యార్థులకు సిగరెట్లు విక్రయిస్తున్న పాన్ షాప్ పై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మట్టెవాడ పోలీసులు చర్యలు తీసుకున్నారు. మట్టెవాడ సిఐ ఎన్ కరుణాకర్ రావు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం సుమారు గం. 01.25ని.ల సమయంలో ఏవివి స్కూల్/కాలేజ్ సమీపంలో ఉన్న ఒక పాన్ షాప్ వద్ద మైనర్ విద్యార్థి సిగరెట్ ప్యాకెట్ కొనుగోలు చేస్తున్న విషయం గమనించిన పోలీస్ సిబ్బంది అతనిని ఆపి విచారించగా, అతను 16 సంవత్సరాల వయస్సు గల విద్యార్థి అని వెల్లడించాడు. దీనిపై పాన్ షాప్ యజమాని చొల్లోటి రాజును ప్రశ్నించగా, అతను మైనర్ విద్యార్థులకు సిగరెట్లు, బీడీలు మరియు పాన్ మసాలా పదార్థాలు విక్రయిస్తున్నట్లు అంగీకరించాడు. అనంతరం పాన్ షాప్‌లో తనిఖీలు నిర్వహించగా, వివిధ బ్రాండ్లకు చెందిన సిగరెట్ ప్యాకెట్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువుల మొత్తం విలువ సుమారు రూ.16,230/–గా గుర్తించబడింది. ఈ చర్యల నేపథ్యంలో, పాన్ షాప్ యజమాని పై సి ఓ టి పి ఏ యాక్ట్, 2003 (సిగరెట్స్ అండ్ అదర్ టొబాకో పౌడర్ యాక్ట్) మరియు జువైనల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ తరఫున ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, మైనర్ పిల్లలకు పొగాకు పదార్థాలు విక్రయించడం చట్ట విరుద్ధం. ఇలాంటి చర్యలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడును. అలాగే, తల్లిదండ్రులు మరియు విద్యా సంస్థలు పిల్లలపై మరింత పర్యవేక్షణ వహించవలసినదిగా కోరారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించబడుతుందని సిఐ పేర్కొన్నారు.

# విశ్వబ్రాహ్మణ ఆధ్వర్యంలో పచ్చ రంగుల జెండా ఆవిష్కరణ

- సంఘం అధ్యక్షుడు రాసమల్ల సతీష్ పంచరంగుల జెండాను ఆవిష్కరించారు.



**చెన్నారావుపేట మార్చి 20 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట గ్రామంలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా పంచరంగుల జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు రాసమల్ల సతీష్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ముందుగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గారి ప్రతిమను గ్రామంలోని వాడవాడలా ఊరేగించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం భవనం వద్ద పంచరంగుల జెండాను ఆవిష్కరించారు. ఏటా ఉగాది సందర్భంగా ఆనవాయితీగా వస్తున్న ఈ వేడుకను స్థానిక విశ్వబ్రాహ్మణులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వజ్జంతి రంజిత్, కోశాధికారి మడప రాజు, ప్రచార కార్యదర్శి వజ్జెంతి రమేష్‌లతో పాటు సంఘ సభ్యులు శంకర్, సదానందం, రమేష్, నరసింహచారి, వెంకన్న, సాంబయ్య, గంగయ్య, తిరుపతి, జితేందర్, రాజు, అజయ్ పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ శాంతికి క్రమశిక్షణకు చిహ్నం..!

- -ముస్లిమ్ సోదరులకు 'రంజాన్ తోపా' పంపిణీ చేసిన ఏమ్మార్వో రాజ్ కుమార్ ఎంపిడిఓ రవీందర్



**సంగెం,మార్చి20(ప్రజాజ్యోతి):** ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సంతోషంగా,కొత్త బట్టలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఈ"రంజాన్ తోఫా"పథకాన్ని ప్రవేశపెట్టారని,కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను ప్రభుత్వం గౌరవిస్తోందని సంగెం మండల తహసీల్దార్ రాజ్ కుమార్ ఎంపిడిఓ రవీందర్ అన్నారు.శుక్రవారం రోజున మండల కేంద్రంలో ముస్లిం సోదరులకు రంజాన్ తోపా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రంజాన్ పండుగ శాంతికి,క్రమశిక్షణకు చిహ్నం అని,ఈ పవిత్ర మాసంలో ప్రభుత్వం ఇచ్చే ఈ చిన్న కానుక మీ కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేర్ల లలిత,ఉపసర్పంచ్ ఆగపాటి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాదవరెడ్డి,నియోజకవర్గ జిల్లా మండల నాయకులు జనగాం రమేష్ గౌడ్,కందగట్ల నరహరి,మడత కేశవులు,అచ్చ నాగారాజు,కోడూరి శ్రీనివాసరావు,జగన్నాథచారి,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎం.డి.పాషా,ఇస్మాయిల్ తదితరులు ఉన్నారు

# గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బట్టల పంపిణీ





**వెంకటాపూర్ మార్చి 20 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామపంచాయతీ పరిధి ఉట్లతోగు గొత్తి కోయ లకు గ్రేస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ దేవరాజు ఏకాంబరం, జిల్లా కోఆర్డినేటర్ సత్య నారాయణ మాట్లాడారు. అటవీ ప్రాంతంలో ఎలాంటి సౌకర్యాలు లేకుండా జీవిస్తున్న నిరుపేదలకు ట్రస్టు తరుపున సాయం అందించడం జరిగిందన్నారు. 50 మంది పిల్లలతో పాటు పెద్దవాళ్లకు రగ్గులు, దుప్పట్లు,మహిళలకు చీరలు,టవల్స్ అందించడం జరిగిందన్నారు. ఇక్కడ పరిస్థితులు చూసిన తర్వాత వీరికి మళ్ళీ దోమతెరలతో పాటు సోలార్ లైట్స్ అందించేందుకు కావలసిన ఏర్పాట్లు చేసే విధంగా త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో బూర్గుపేట గ్రామ సర్పంచ్ సేదమల్లక్క సారంగం, నాయకులు భీమ్రావు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిర్ర గణేష్ లెక్చరర్ చిర్ర సురేష్,రత్నం సురేందర్, కేతిరి బిక్షపతి తదితరులు ఉన్నారు.

# ముస్లిం మహిళలకు రంజాన్ కిట్లు పంపిణీ

- గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్



**వర్ధన్నపేట, మార్చి 20, ప్రజా జ్యోతి.** :వర్ధన్నపేట మండలం లోని నల్లబెల్లి గ్రామంలో నేడు జరిగే పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం మహిళ సోదరీమణులకు ప్రభుత్వం ద్వారా ఈద్ ముబారక్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ మాసం అనేది ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా భావించి ఉపవాస దీక్షలతో క్రమశిక్షణగా దాతృత్వం ధార్మిక చింతనల కలయికతో పవిత్ర రంజాన్ మాసాన్ని కొనసాగిస్తూ ఆధ్యాత్మిక భావనలతో ఇతరులకు సహాయం చేయాలనే సంకల్పంతో ఉపవాస దీక్షలు సాగుతాయని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మైనార్టీలకు అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మేకల దేవేందర్, వార్డు సభ్యులు మహమ్మద్ జమీలభి, మైనార్టీ సంఘం అధ్యక్షులు మహమ్మద్ జాఫర్ మియా, రఫిక్, పాషా తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీలో వివక్షత

- - వడ్లకొండలో పేద ముస్లిం కుటుంబాలకు అందని రంజాన్ తోఫా కిట్లు
- - అధికారులకు నాయకులకు మేము కనిపించడం లేదా అని ఆవేదన వ్యక్తం చేస్తున్న ముస్లింలు



**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి)** మండలం, వడ్లకొండ గ్రామంలో పేద ముస్లిం కుటుంబాలకు ప్రభుత్వం ఆధ్వర్యంలో పంపిణీ చేయాల్సిన రంజాన్ తోఫా కిట్లు అందకపోవడంతో బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పేద ముస్లిం కుటుంబాలకు తోఫా కిట్లు అందిస్తున్నప్పటికీ, తమ గ్రామానికి మాత్రం ఇప్పటి వరకు ఒక్క కిట్ కూడా అందలేదని వారు తెలిపారు. గ్రామంలో మొత్తం 13 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నాయని, అయితే అందరికీ రావలసిన రంజాన్ తోఫా కిట్లు ఏవీ అందకపోవడం పట్ల తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను గుర్తించడం లేదని, ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు బ్యాంకుగా చూసి, ఇప్పుడు వివక్షత చూపుతున్నారని ఆరోపించారు. ఈ సమస్యకు మండల అధికారులా, ముస్లిం మత పెద్దలా, స్థానిక నాయకులా ఎవరు బాధ్యత వహించాలో అర్థం కావడం లేదని గ్రామస్తులు పేర్కొన్నారు. వెంటనే తమ సమస్యను గుర్తించి, రంజాన్ తోఫా కిట్లు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎమ్మెల్యే నాగరాజు చొరవ తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

# తాటికాయల రాకేష్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి మార్చి 20 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఎస్ సి కాలనీ లో తాటికాయల రాజేష్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి హాజరై అతని పార్థీవ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. సర్పంచ్ వెంట ఉప సర్పంచ్ మచ్చ రమేష్, పిరని ప్రవీణ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 20 ( ప్రజాజ్యోతి ):** పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన నిబంధనలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. జిల్లాలో జరుగుతోన్న వార్షిక పరీక్షలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్స్ లకు పలు కీలక సూచనలు జారీ చేశారు. పరీక్ష కేంద్ర ప్రాంగణంలోకి మొబైల్ ఫోన్లు ఎవరికీ అనుమతి లేదని, పరీక్ష కేంద్రం లోపల వాహనాలు కూడా అనుమతించబడవని, క్లినికల్ స్టాఫ్ పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రాన్ని వదిలి వెళ్లకూడదని, పరీక్ష ప్రారంభానికి ముందు సీఎస్ లు స్వయంగా కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, పరీక్ష గదుల్లో ఎలాంటి మెటీరియల్ లేకుండా ముందుగానే నిర్ధారించాలని, పోలీస్ సిబ్బందికి కూడా పరీక్ష



కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించబడవని, పరీక్ష కేంద్రం లోపలికి హ్యాండ్ బ్యాగ్‌లకు కూడా అనుమతి లేదని, పరీక్ష రాయని ఇతర గదులను తప్పనిసరిగా లాక్ చేయాలని, పేపర్ లీకేజ్ వంటి ఘటనలు జరగకుండా సీఎస్ లు పూర్తిగా బాధ్యత వహించాలని, ఒక్క బెంచ్‌పై ఒక్క విద్యార్థి మాత్రమే కూర్చునేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని డిపార్ట్మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్ లకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ రామరాజు, ఏపీఓ శ్రీధర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం చేసుకోండి...కానీ యువత ప్రాణాలతో చెలగాటం ఆడకండి..!

- -చట్టాన్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు
- -సంగెం ఎస్సై వంశీకృష్ణ





**సంగెం,మార్చి20(ప్రజాజ్యోతి ):** 18 ఏళ్ల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని పాన్ డబ్బాల ముసుగులో గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠినమైన పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని సంగెం ఎస్సై వంశీకృష్ణ అన్నారు.శుక్రవారం రోజున మండలంలోని వివిధ గ్రామాలలో స్కూల్స్ కాలేజెస్ కీ సమీపంలో ఉన్న పాన్ షాపులు కిరాణా స్టోర్స్ పై తనికీలు నిర్వహించారు.ఈ సందర్భంగా సిగరెట్లతో పాటు ప్రభుత్వంచే నిషేధించబడిన గుట్కా,పాన్ మసాలా ప్యాకెట్లను నిల్వ ఉంచిన పాన్ డబ్బాలపై మెరుపు దాడులు నిర్వహించారు.అనంతరం పొగాకు నియంత్రణ చట్టం(COTPA) కింద తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తాటి మొగిలి,ఎలుగురు రంగంపేట స్కూల్ ఎదురుగా ఉన్న బోనాల శ్రీనివాస్,పల్లరిగూడ గ్రామానికి చెందిన మహ్మద్ అక్రమ్ పోడేటి బాబు పై కేసు నమోదు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ...స్కూల్స్ కాలేజ్ లు సమీపంలో ఎటువంటి సిగరెట్లు ఉత్పత్తులు అమ్మకూడదని హెచ్చరించారు. మేము ఈ రోజు వచ్చి వెళ్ళిపోతామని అనుకోవద్దని,ఇకపై ప్రతిరోజూ నిఘా ఉంటుందని,సివిల్ డ్రెస్‌లో మా కానిస్టేబుళ్లు తిరుగుతుంటారని,ఎవరైనా దొరికితే చట్టపరమైన చర్యలు తప్పవు అని ఎస్సై స్పష్టం చేశారు.ఎస్సై వెంట కానిస్టేబుల్ లు శంకర్,నవీన్,కిషోర్,ఉన్నారు

## రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 20,** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా ఎస్పీ సంకీర్త్ చేతుల మీదుగా మండల కేంద్రానికి చెందిన జన్నె యుగేందర్ కు రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారం అందుంచారు వివాకానంద సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఉగాది పురస్కారాల ప్రధాన కార్యక్రమంలో భాగంగా రంగస్థలం నటుడిగా జానపద ఉద్యమ గాయకుడిగా కళా రంగంలో ఉంటూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేస్తూ పలు రకాల నాటకాలను ప్రదర్శిస్తూ విశిష్ట సేవలు అందించిన జన్నె యుగంధర్ కు పురస్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కళాకారులు అభిమానులు పాల్గొన్నారు

## పోకిరిలను అరెస్టు చేయాలి



**చిట్యాల( ప్రజా జ్యోతి ) మార్చి 20,** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎస్సై పి సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాల వద్ద పోకిరీలు బాధ్యతారహితంగా ద్విచక్ర వాహనాలపై అతివేగంగా వెళుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మద్యం తాగుతూ పోకిరీలు చేస్తున్న ఆగడాలను అరికట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ముష్కి అజయ్ సరిగమల శశివర్ధన్ అక్షయ మానసి తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ



**మహాముత్తారం, మార్చి 20. ప్రజాజ్యోతి** మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని నాలుగు అంగన్వాడి సెంటర్ మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం సర్పంచ్ పురుషోత్తం సునీత శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీమల్లు ,పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ వార్డు సభ్యులు చిర్ర రమేష్ అంగన్వాడీ టీచర్లు స్వప్న ప్రమీల రాజసమ్మక్క లక్ష్మీ గర్భిణీలు బాలింతలు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం పంపిణీ



**మహాముత్తారం,మార్చి 20. ప్రజాజ్యోతి** మండలంలోని నిమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సిడిపిఓ రాధిక రెడ్డి ,సూపర్వైజర్ నాగరాణి ఆదేశాల మేరకు నిమ్మగూడెం అంగన్వాడి సెంటర్ 3లో మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫాం సర్పంచ్ జాడి రాజేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బికోజి, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆయమ్మ నాగరాణి, ప్రీ స్కూల్ పిల్లలు,పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

## ములుగులో బ్యూటిషన్ టైలరింగ్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగులో వేద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం బ్యూటిషన్ ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు జనార్దన్ నోముల హాజరై మాట్లాడుతూ..మహిళ ఆర్థికాభివృద్ధి స్వయం ఉపాధి లక్ష్యంగా వేద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ములుగులో బ్యూటిషన్ ఉచిత శిక్షణ కేంద్రం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమం అనంతరం సర్టిఫికెట్ తో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు.ఈ శిక్షణ పొందే అభ్యర్థులు సొసైటీ కో ఆర్డినేటర్లు మౌనిక, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.ఆసక్తిగల అభ్యర్థులు టైలరింగ్ బ్యూటిషన్ కోర్సులకు సోమవారం వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, శిక్షణ స్థలం ములుగులోని పత్తిపల్లి రోడ్ లో ఉన్న సోనీ పార్లర్,నాగవేణి టైలరింగ్ షాప్ శివాలయం రోడ్ ఆల్ఫా బేకరి పక్కన ఉన్నాయని తెలిపారు.ఆసక్తిగల వారు 6281771545 నెంబర్ లో సంప్రదించాలని పేర్కొన్నారు.



# రంజాన్ సందర్భంగా ఈద్గాల్లో ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ సిటీ, మార్చి 20 (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని నగర పరిధిలోని ఈద్గాల్లో జరుగుతున్న ఏర్పాట్లను హన్మకొండ జిల్లా కలెక్టర్/గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నగరంలోని ఎల్‌బీ నగర్, మట్వాడ, బొక్కలగడ్డ ప్రాంతాల్లో ఉన్న ఈద్గాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న శానిటేషన్, తాగునీరు, లైటింగ్, పార్కింగ్ తదితర ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముస్లిం సోదరులు రంజాన్ సందర్భంగా ప్రార్థనలు ప్రశాంతంగా నిర్వహించుకునేలా అన్నిఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈద్గాల్లో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులను నిరంతరం కొనసాగించాలని సూచించారు. శానిటేషన్ మరియు ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో పని చేసి, ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. స్థానిక మత పెద్దలతో మాట్లాడి వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, షామియానా, టెంట్లు, మంచినీటి, సౌండ్ సిస్టం తదితర అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సి.ఎం. హెచ్.ఓ డా. రాజా రెడ్డి, ఈఈ లు రవి కుమార్, సంతోష్ బాబు, డీఈలు, ఏఈలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సాటి మనిషికి సహాయమే నిజమైన మానవత్వం

- కర్ల శ్రీజ చదువులో కూడా తరగతిలోనే టాప్ విద్యార్థి అని, తన చదువుకు పేదరికం ఎప్పుడూ అడ్డు కాకూడదు.
- పేదింటి బిడ్డకు అండగా నిలబడి, దాతృత్వాన్ని చాటుకున్న కళ్యాణి



**ఏటూర్ నాగారం మార్చి 20 ప్రజాజ్యోతి** ఏటూరునాగారం మండల కేంద్రంలోని జెడ్.పి.ఎస్.ఎస్. ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న పేదింటి బాలిక కర్ల శ్రీజ అను బాలికను ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి అక్కున చేర్చుకుని, అండగా నిలబడి, పేదరికం చదువుకు అడ్డం కాకూడదని, పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, దుస్తులు, అలాగే 50 కేజీల బియ్యని పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భముగా రేగ కళ్యాణి మాట్లాడుతూ ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల యందు 8వ తరగతి చదువుతున్న కర్ల శ్రీజ అనే విద్యార్థిని కుటుంబం చాలా పేద కుటుంబం అని, తండ్రి మరణించారని, తల్లి కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగించలేకపోతున్నది అని తెలిసి, వెంటనే చలించిపోయానని, పేదరికం ఎప్పుడూ చదువుకు అడ్డం కాకూడదని, వెంటనే ఆ విద్యార్థినికి పాఠశాలకు రావడానికి సైకిల్, చదువుకోవడానికి పుస్తకాలు, వేసుకోవడానికి నాలుగు జతల దుస్తులు, వారి కుటుంబానికి నెలకు సరిపడ 50 కేజీల బియ్యం అందించానని అన్నారు. అలాగే ఆ బాలికకు అండగా ఉండి భవిష్యత్తులో ఆమె చదువుకు ఇబ్బంది కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు చేసిన సహాయమే నిజమైన సంతోషాన్ని ఇస్తుంది అని అన్నారు. కర్ల శ్రీజ అనే విద్యార్థి మంచిగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత హోదాలో నిలవాలని, ఏటూరునాగారం మండలానికి మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిటమట రఘు, రామన్నగూడెం సర్పంచ్ గద్దల నవీన్, ఆత్మ డైరెక్టర్ సయ్యద్ ముస్తఫా, మేడారం డైరెక్టర్ గీకురు భాగ్య, మండల నాయకులు గంపల శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వాగ్ జాయికి పూజలు

**పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి )** పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం స్థానిక గిరిజనులు వాగ్ జాయి మాతాకు ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ప్రతి ఏటా ఉగాది పర్వదినం సందర్భంగా వాగ్ జాయి మాతాకు తండా వాసులు భక్తి శ్రద్ధలతో పూజించి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పాడి పంటలు బాగా పండాలని, పిల్లాపాపలు ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించమని వేడుకున్నారు. అనంతరం వాగ్ జాయి మాతాకు నెయ్యి, బెల్లం అన్నంతో తయారు చేసిన నైవేద్యంను చెల్లించి చల్లంగా చూడమని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తండా వాసులు ఇస్లావత్ లాక్య, అనిల్, రవీందర్, రాంచందర్, నరేష్, ధానమ్మ, లాలమ్మ, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 'ఎక్స్‌పోర్ట్ ఇంటర్నేషనల్ కొరియర్ అండ్ కార్గో సర్వీసెస్' ప్రారంభం




**వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి):** నగర ప్రజలకు అంతర్జాతీయ స్థాయి కొరియర్ సేవలను మరింత చేరువ చేయాలనే ఉద్దేశంతో పోచమ్మ మైదాన్ లో మెట్టుపల్లి రమేష్ ఏర్పాటు చేసిన "ఎక్స్‌పోర్ట్ ఇంటర్నేషనల్ కొరియర్ అండ్ కార్గో సర్వీసెస్" కార్యాలయం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ డీసీసీ అధ్యక్షులు మహ్మద్ అయూబ్ మరియు హనుమకొండ డీసీసీ అధ్యక్షులు,బికుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి లు హాజరై రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన గావించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి కొరియర్ సేవలు వరంగల్ నగరంలో అందుబాటులోకి రావడం వ్యాపారవేత్తలు, విద్యార్థులు, ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విదేశాలకు డాక్యుమెంట్లు, పార్సెల్స్ వేగంగా మరియు భద్రంగా పంపించుకునే సౌకర్యం ఈ కేంద్రం ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ సేవలను వినియోగించుకొని తమ అవసరాలను సులభంగా తీర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వ్యాపారవేత్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## హేమాచలుని హుండీ ఆదాయం రూ:12,59,594/-

- ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.మహేష్.



**మంగపేట మార్చి 20 ప్రజాజ్యోతి**:మండలంలో రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధిగాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానానికి సంబందించిన భక్తులు సమర్పించిన 9 కానుకల మొక్కుబడి హుండిలను శుక్రవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి హుండీల పర్యవేక్షణ అధికారిగా మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వాణాధికారి ఆర్.మహేష్ అధ్యర్యంలో లెక్కించగా రూ:12,59,594/- పన్నెండు లక్షల యాభై తొమ్మిది వేల ఐదు వందల తొంబై నాలుగు రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ కార్యనిర్వాణాధికారి, పర్యవేక్షణధికారి బి.శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది, మంగపేట మండల పోలీస్, రెవెన్యూ అధికారులు, మల్లూరు గ్రామపంచాయతీ సిబ్బంది, వివిధ సేవా సమితి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యువ మండల్ వికాస్ అభ్యాన్



**మంగపేట మార్చి 20 ప్రజాజ్యోతి** కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా యువ మండల్ వికాస్ అభ్యన్ కార్యక్రమంలో భాగంగా చివరి రోజు మండలలోని చుంచుపల్లి గ్రామంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ కళ్ళేబోయిన కిరణ్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల తహసీల్దార్ తోట రవీందర్, వనవాసి కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తహసీల్దార్ తోట రవీందర్ మాట్లాడుతూ ఈ యువ మండల్ వికాస్ అభ్యాన్ ద్వారా యూత్ మరియు యువజన సంఘాలు అభివృద్ధికి ఎంతోగాను పాటుపడతాయని అలాగే వివిధ గ్రామాలలో ఉన్నటువంటి యువత యువజన సంఘాలుగా ఏర్పడి వారి వారి గ్రామాలను అభివృద్ధి చేసుకుంటూ వారు కూడా ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చేటువంటి బెనిఫిట్స్ ను కూడా మిరు అందిపుచ్చుకోవాలని తెలిపారు. వనవాసి కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా సంఘటన మంత్రి నూనె రాజు మాట్లాడుతూ మండల పరిధిలో స్వచ్ఛందంగా అనేక కార్యక్రమాలు చేస్తూ ముందుకు రావాలని డ్రగ్స్ పైన విద్యార్థిని విద్యార్థులు యూత్ యువజన సంఘాలు అవగాహన కలిగి ఉండాలని డ్రగ్స్ తీసుకోవడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని అలాంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని యువజన సంఘాలకు తెలియజేయడం జరిగింది.అనంతరం మండలంలోని 10 యువజన సంఘాలకు కేటాయించిన మై భారత్ స్పోర్ట్స్ కిట్స్ ను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువత మరియు యువజన సంఘాలు పాల్గొనడం జరిగింది.

## ఆస్తులనే కాదు ఆశయాలను వారసత్వంగా తీసుకోవాలి

- బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు
- రంజాన్ సందర్భంగా వంట సామాగ్రి పంపిణీ

**వరంగల్ సిటీ, మార్చి20(ప్రజాజ్యోతి):** పిల్లలు ఆస్తులనే కాదు, తల్లిదండ్రుల ఆశయాలను వారసత్వంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు అన్నారు. రంజా పర్వదినాన్ని పురస్కరించకొని బక్కి ప్రభాకర్ మెమోరియల్ ట్రస్టు అధ్యక్షులు, బీజేపీ నాయకులు బక్కి రంజిత్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని ట్రస్టు భవన్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ముఖ్య అతిదులుగా విచ్చేసి ముస్లింలకు నిత్యావసరాలు అందించి మాట్లాడారు. రంజాన్ మాసం ముస్లింలకు పవిత్రమైనదని అన్నారు. ఉపవాస దీక్షలతో ఆధ్యాత్మికత, త్యాగం, సేవా భావాలు పెంపొందుతాయన్నారు. పండుగలకు పేదరికం అడ్డు రావద్దని ప్రతీ ముస్లీం ఆనందంగా పండుగ జరుపుకోవాలనే సదుద్దేశంతో బీజేపీ నాయకులు బక్కి రంజీత్ తన తండ్రి పేరిట ఈ కార్యక్రమం నిర్వహించటం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని బక్కి రంజిత్ కుమార్ ను అభినందించారు. నిస్సహాయకులకు, పేదలకు సేవ చేయటంలోనే సంతృప్తి ఉంటుందని తండ్రి చెప్పిన విలువలకు కట్టుబడి ప్రజాసేవలోకి వచ్చానని బక్కి రంజిత్ చెప్పారు. బక్కి ప్రభాకర్ మెమోరియల్ ట్రస్టు ద్వారా ముున్ముందు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిసానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖిలా వరంగల్ అధ్యక్షులు తాళ్ళపల్లి అర్జున్ గౌడ్, ఆరె కార్తిక్, దామెర చేరువు వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బక్కి రవి, నాయిని అశోక్, గండ్రాతి కుమార్, ముస్లిం పెద్దలు జాకీర్ బషీర్, ఫాయస్ పాషా, రహమాన్, స్థానిక నాయకులు కర్నె రవీందర్, శ్రీరామోజు మోహనాచారి, చాపల నాగరాజు, మరియు యువకులు బక్కి ఇంద్రసేనా, సాయి నిఖిల్, విదుర్, సుహాస్, రిషీశ్వర్, వంశీ, బండి వినీత్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ బడ్జెట్‌పై బీజేపీ ధ్వజం

- "గ్యారంటీలకు పాడె... ప్రజలకు మోసం"
- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్



వరంగల్ సిటీ, మార్చి20 (ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్ "మోసం,దగా,ప్రజా వంచన"తో నిండి ఉందని ఆయన ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలుకు పాడె కట్టే విధంగా బడ్జెట్ రూపొందించారని వ్యాఖ్యానించారు. వరంగల్ జిల్లాకు ఈ బడ్జెట్ పూర్తిగా నయవంచనగా మారిందని పేర్కొన్నారు. ఎంజీఎం ఆస్పత్రి అభివృద్ధి, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణానికి రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. అంకెల ఆర్భాటం, కేటాయింపుల ప్రగల్భాలు తప్ప ప్రజలకు ఉపయోగపడేదేమీ లేదని అన్నారు. వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేంద్ర నిధులపై ఆధారపడటం తప్ప రాష్ట్ర ప్రభుత్వం చేసిన పని ఏమీ లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేస్తూ మరో లక్ష కోట్ల రూపాయల అదనపు అప్పు భారం మోపేందుకు సిద్ధమవుతున్నారని, ఇది సిగ్గుచేటని మండిపడ్డారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ పార్క్, హైవే రోడ్ల అభివృద్ధిపై ఎలాంటి ప్రస్తావన లేకపోవడం దురదృష్టకరమని తెలిపారు. గ్రేటర్ వరంగల్‌కు మరోసారి మొండిచేయి చూపినట్టేనని అన్నారు. రైతు భరోసా నిధులు నిలిపివేయడం, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు సహాయం లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. మహిళలకు హామీ ఇచ్చిన రూ.2500లు, వృద్ధులకు రూ.4000 పెన్షన్ పెంపుపై ఎలాంటి ప్రస్తావన లేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి అంశం బడ్జెట్‌లో లేకపోవడం యువతను నిరాశకు గురిచేసిందన్నారు. విద్యార్థులకు హామీ ఇచ్చిన రూ.5 లక్షల భరోసా కార్డుకు కేటాయింపులు చేయలేదని తెలిపారు. ఆరోగ్యశ్రీ కంటే బకాయిలే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యా రంగానికి తగిన నిధులు కేటాయించలేదని, దేవాదాయ శాఖ, పుష్కరాల నిధుల విషయంలో కూడా నిర్లక్ష్యం చూపించారని విమర్శించారు. బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని అన్నారు.దావోస్, గ్లోబల్ సమ్మిట్ పేరుతో పెట్టుబడులు వచ్చాయని చెప్పడం తప్ప వాటి వివరాలు వెల్లడించలేదని ప్రశ్నించారు. వరంగల్ జిల్లాకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై జిల్లా మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు.వరంగల్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రజలకు ఏమి చెప్పి తిరుగుతారని ప్రశ్నించిన ఆయన, గల్లీలో గప్పలు కొట్టడం తప్ప జిల్లాకు రూపాయి కూడా తేలేదని విమర్శించారు.

## నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ బృందంతో పోలీసులు ఆకస్మికంగా విస్తృత స్థాయి తనిఖీలు

- పసర.ఎస్ ఐ తాజుద్దీన్



గోవిందరావుపేట /ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్. ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ సూచనలు అనుసరిస్తూ సీ ఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో శుక్రవారం గోవిందరావుపేట మండలం పస్రా కేంద్రంలో పోలీసులు, నార్కోటిక్స్ డాగ్ స్క్వాడ్ బృందంతో కలిసి ఆకస్మికంగా విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. కిరాణా దుకాణాలు, మెడికల్ షాపులు, ఇతర దుకాణాల్లో ప్రత్యేకంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్ ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ అక్రమ మత్తు పదార్థాల విక్రయం, నిల్వలను అరికట్టడం మరియు ప్రజల్లో అవగాహన పెంపొందించడం కోసం. నార్కోటిక్స్ డాగ్ సహాయంతో ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.తనిఖీల సందర్భంగా అనుమానాస్పద పదార్థాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలు ఉన్నాయా అనే దానిపై దృష్టి సారించారు. ఎలాంటి అక్రమ పదార్థాలు దొరికితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు చట్టాలను పాటిస్తూ సహకరించాలని, అనుమానాస్పద విషయాలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# కోడిపందెం స్థావారాల పై పోలీసుల దాడులు

- పోలీసుల అదుపులో 6గురు పందెం రాయుళ్లు
- రూ.2570 ,2 పందెం కోళ్ళు స్వాధీనం
- కొంత మంది పందెం రాయుళ్లు పోలీసులను చూసి పరారయ్యారు
- ప స ర.ఎస్ ఐ తాజుద్దీన్



గోవిందరావు పేట /ములుగు స్టాఫ్ రిపోర్టర్ పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు మోట్లగూడెం అట వి ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న కోడిపందాలపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. నమ్మదగిన సమాచారంతో చేపట్టిన ఈ దాడుల్లో 6 గురిని అదుపులోకి తీసుకున్నారు. రూ. 2570 నగదు.2 పందెం కోళ్ళు స్వా ధీనం చేసుకోవడం జరిగింది.దాడి సమయంలో మరో కొంత మంది పోలీసులు చేరుకున్న విషయాన్ని గమనించి అక్కడి నుంచి పరారయ్యారు. అదుపులోకి తీసుకున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.అక్రమంగా కోడిపందాలు నిర్వహించడం చట్ట విరుద్ధం. ఇటువంటి కార్యకలాపాలలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సైలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయపర్తి ముస్లిం సోదరులకు రంజాన్ ఈద్ తోఫా

- సర్పంచ్ గారే.సహేంద్ర బిక్షపతి



రాయపర్తి మార్చి 20(ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రంజాన్ సందర్భంగా నిరుపేద ముస్లిం కుటుంబాలకు ఈద్ తోఫా కిట్లను ప్రభుత్వం అందిస్తోంది.ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి మండల కేంద్రంలోని మస్జిద్ ఏ నూర్ లో తోఫా అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పేద ముస్లింలు కూడా సంతోషంగా, ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతోప్రభుత్వం ఈద్ తోఫాను అందా చేయడం జరిగిందని అన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం తోతెలంగాణ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల పట్ల ఉన్న ప్రేమకు, నిబద్ధతకు నిదర్శనమని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవోకిషన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి పల్లె వినోద్ ఉపసర్పంచ్ మచ్చ రమేష్,వార్డు సభ్యులుమహ్మద్. ఫిరోజ్,గారే కళ్యాణి విష్ణుమస్జిద్ సదర్ సాబ్ మహ్మద్ హుస్సేన్,నయబ్ సదర్ ఇక్బాల్ కమిటీ సభ్యులు షకీల్, రఫీ, చోటు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ



వరంగల్ సిటీ, మార్చి 20(ప్రజాజ్యోతి):ముస్లింల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని 17వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్) అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారంగా గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ పరిధిలోని ఆదర్శ నగర్, జాన్ పాకలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) మరియు ఎండీ జానీ ఆధ్వర్యంలో పేద ముస్లిం మహిళలకు, వృద్ధులకు శుక్రవారం రంజాన్ తోఫాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ముస్లింల పట్ల వివక్ష చూపిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముస్లింలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ దస్తగిరి, డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు వద్దే కోటేశ్వర్, ఎల్లపురం భరత్, మార్గం మహేష్, ఎండీ సలీం, పసునూరి శ్రవణ్, మైనార్టీ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## కట్టు కాలువ గండి కాదు.. ప్రభుత్వ నిర్లక్ష్యానికి గండి!

- 22 లక్షల పనికి ఒక్క వర్షమే చాలు.. నాణ్యత ఎక్కడ..?
- పంటలు ఎండిపోతున్నా.. అధికారులకు కదలికలే లేవు!
- రైతులే గండి పూడ్చితే.. ప్రభుత్వ యంత్రాంగం ఏం చేస్తుంది..?
- నీళ్లు వృథా.. రైతు కష్టం నాశనం.. బాధ్యత ఎవరిది..?
- కాలువను అడ్డుకున్నవారిపై చర్యలు ఎక్కడ..? లేక ఆశ్రయం ఉందా..?
- ఎమ్మెల్యే జోక్యం కోరుతున్న రైతులు.. వెంటనే చర్యలు కావాలి!

పర్వతగిరి, మార్చి 20 (ప్రజాజ్యోతి )పర్వతగిరి మండల కేంద్రంలో నిర్మించిన కట్టు కాలువ ప్రస్తుతం రైతులకు ఆశగా కాకుండా ఆందోళనగా మారింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 జూన్‌లో ప్రారంభించిన ఈ కట్టు కాలువ పనులు, కల్లెడ గ్రామంలోని ఆవకుంటకు నీరు చేరే విధంగా దాదాపు ₹22 లక్షల వ్యయంతో నిర్మించబడింది. భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా అవ్వగారి చెరువు నుండి వచ్చే మత్తడి నీటిని వృథా కాకుండా వినియోగించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్ చేపట్టారు. అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆర్ & బి రోడ్డుదగ్గర కాలువ తెగిపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. గండి పడిన కాలువను ఇప్పటివరకు అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యాసంగి వరి పంట వేసిన రైతులు ప్రస్తుతం పొట్టదశలో ఉన్న పంటలను కాపాడుకోవడానికి ఈ కాలువపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీటి కొరతతో ఎండిపోతున్న పొలాలను కాపాడేందుకు రైతులు స్వయంగా ఇసుక బస్తాలతో గండి పూడ్చే ప్రయత్నం చేశారు. కానీ, కాలువ తన పొలంలో ఉందని చెప్పుకుంటూ ఓ వ్యక్తి రైతులను అడ్డుకోవడంతో పాటు, వారు వేసిన బస్తాలను రెండుసార్లు తొలగించిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. అంతేకాకుండా, కాలువలో ఏర్పాటు చేసిన మోటార్ వైర్లను కూడా కట్ చేయడం రైతుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తోంది. మా పంటలు ఎండిపోతున్నాయి... నీళ్లు ఇవ్వకుండా వృథాగా వదిలేస్తున్నారు అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గండి పూడ్చి, కాలువ ద్వారా నీరు సరఫరా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. గతంలో ఎస్సారెస్పీ కాల్వ ద్వారా కొంకపాక, చౌటపల్లి, వడ్లకొండ గ్రామాల చెరువులు నిండటంతో బొందివాగు పారుతూ రైతులకు ఎంతో ఉపశమనం కలిగిందని వారు గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం కూడా అదే విధంగా చెరువులు నింపి, బొందివాగు ప్రవాహం పునరుద్ధరించాలని, రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.



# ఎస్సీ యువతకు బంగారు అవకాశం

- స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం




**వరంగల్, మార్చి 20(ప్రజాజ్యోతి):** షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రత్యేక ప్రణాళిక 2025-26"ను అమలు చేస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం అధికారులు తెలిపారు. ఈ పథకం కింద అర్హత కలిగిన వరంగల్ జిల్లా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో ఓ బి ఎం ఎం ఎస్ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల వారికి కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2.00 లక్షలు మించకూడదని తెలిపారు. వ్యవసాయేతర పథకాల కోసం 21 నుండి 50 సంవత్సరాలు, వ్యవసాయ పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉండాలని పేర్కొన్నారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాలు, అవసరమైన ఇతర పత్రాలను సమర్పించాలి. రవాణా రంగంలో ఎలక్ట్రిక్ రెండు చక్రాల వాహనాలు రూ.1 లక్ష వరకు, ఈ-ఆటోలు రూ.3 లక్షల వరకు మంజూరు చేస్తారని తెలిపారు. అలాగే స్విగ్గీ, రాపిడో, యుబర్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో ఉపాధి పొందే వారికి ప్రాధాన్యం ఇస్తారు. వ్యవసాయ రంగంలో సోలార్ పంపులు, అనుబంధ పరికరాలకు రూ.3 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు యూనిట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం నుండి స్వయం ఉపాధి పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు మరియు దళిత బంధు పథకం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు అనర్హులుగా పేర్కొన్నారు. దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు మార్చి 17 నుండి 24 వరకు వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ చేసుకుని సంబంధిత ఆన్లైన్ దరఖాస్తుకు ధ్రువీకరణ పత్రాలు జత చేసి కార్యాలయ సంచాలకులు, ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం, వరంగల్ నందు మార్చి 25 లోపు సమర్పించాలని తెలిపారు. అర్హులైన యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద లబ్ధిదారుల ఎంపిక

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 20 (ప్రజాజ్యోతి) :** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మోటార్ సైకిల్‌తో పాటు ఐస్ బాక్స్‌ల యూనిట్లను లబ్ధిదారులకు అందించేందుకు గాను జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి కమిటీ ఛైర్మన్ సందీప్ కుమార్ ఝా ఎంపిక చేశారు. జిల్లాకు కేటాయించిన మొత్తం 13 యూనిట్లకు గాను 101 దరఖాస్తులు రాగా, వాటిలో 94 దరఖాస్తులు ఎంపిక కాగా, ఈ ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, జనరల్ 40 శాతం, మహిళలు 60 శాతం, ఎస్సీ, ఎస్టీ 60 శాతం కోటా ప్రకారం జనరల్ కేటగిరీ నుంచి 8 మంది, ఎస్సీ కేటగిరీ నుంచి ఇద్దరు, ఎస్టీ కేటగిరీ నుంచి ఒకరు, మహిళా కేటగిరీ నుంచి ఇద్దరు లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరవేసే దిశగా కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా చేపల వ్యాపారంలో ఉన్న వారికి సౌకర్యవంతమైన రవాణా, నిల్వ సదుపాయం కల్పించి, వారి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఎంపికైన లబ్ధిదారులకు మే 8న వాహనాలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, డీపీఓ అంబికా సోనీ, జిల్లా ఫిషరీస్ ఛైర్మన్ నీల రాజు, ఇతర కమిటీ సభ్యులు, సొసైటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం..!

- -ప్రతి గల్లీలో సిసి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తా..
- -బాలునాయక్ తండా సర్పంచ్ బాధవత్ నర్సింహానాయక్



**సంగెం,మార్చి20(ప్రజాజ్యోతి):** గ్రామాభివృద్ధిలో భాగంగా బాలునాయక్ తండాలో నూతనంగా మంజూరైన ఎన్ఆర్ఈజీస్ 5 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ బాధవత్ నర్సింహా శుక్రవారం రోజున ప్రారంభించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి,పనులను లాంఛనంగా మొదలుపెట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహా మాట్లాడుతూ..బాలునాయక్ తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా లక్ష్యమని,తండాలో ప్రతి వీధికి సిసి రోడ్డు ఉండాలని,మురికినీటి కాలువల సమస్య లేకుండా చేయాలని ప్రజల సహకారంతో తండాను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు.ఈ సందర్భంగా చాలా కాలంగా వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పుడు రోడ్డు పనులు ప్రారంభించడం పట్ల తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చోళ్లేటి మాదవరెడ్డి,నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్‌గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు,మండల సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,జగన్నాథచారి, గాంధీనగర్ మొండ్రాయి కొత్తగూడెం నల్లబెల్లి గొల్లపల్లి ముమ్మిడివరం సర్పంచులు శ్రీనివాసారావు,గూడా విజయ్,గాలి చేరాలు,వీరేశం,స్వామీ,వీరస్వామీ,ఉపసర్పంచ్ తిరుపతి,వార్డు సభ్యులు మూడు భద్రమ్మ,నునవత్ శ్రీను,జాటోత్ రజిత,బానోత్ రాజు,గుగులోత్ సునీత,బాధవత్ బక్షా,గుగులోత్ సునీత,నాయకులు శ్రీను వీరన్న శివరామ్ భుజేందర్ హన్మంత్ బాలు గోపి దేవేందర్ అనిల్ రంగయ్య,ఫీల్డ్ అసిస్టెంట్ హరీనాధ్,పంచాయితీ కార్యదర్శి రెహానా,సిబ్బంది,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# జనగణన 2027 లో గిరిజనులం

- హిందూ కాలంలో నమోదు చేసుకుందాం.

**ఏటూర్ నాగారం మార్చి 20 ప్రజా జ్యోతి** దేశంలో గిరిజనులకు ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలు ఉన్నాయి. అన్యమత ప్రచారంతో చాలామంది గిరిజనులు క్రైస్తవం, ముస్లిం జనాభాలో కలవడం ద్వారా గిరిజన జనాభా రిజర్వేషన్ ఉద్యోగ ఉపాధి అవకాశాలలో అన్యాయం జరుగుతుంది. ఇతర మతాలలోకి మారిన గిరిజనులు పూర్తిగా తమ సంస్కృతి సంప్రదాయాలకు తిలోదకాలు ఇచ్చేసి పరమత ఆచారాలే పరమావధిక భావిస్తూ గిరిజనుల ఆచారాలని సైతానులుగా, మూడులుగా విశదీకరిస్తూ తమ మత ప్రచారాన్ని వేలం వెర్రిగా విస్తరింప చేస్తున్నారు.

ఇతర మతాల్లో చేరడం వల్ల గిరిజన సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగుతున్నవి అనే విషయాన్ని మన గమనించాల్సి ఉంది. 2027 లో జరిగే జనగణనలో తెలంగాణలో ఉన్నటువంటి గిరిజన ప్రజలు హిందూ కాలంలో నమోదు చేసుకోవాల్సి ఉంది. మతం మారిన గిరిజనలకు రిజర్వేషన్ రద్దు జరుగుతుందనే నిజం ను గమనించవలసి ఉంది.

నేటి సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్న యువకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గిరిజన సమాజంలో చైతన్య తీసుకురావాల్సి ఉంది. గిరిజనలు ముమ్మాటికి హిందువులనే నిజం గ్రహించాలి. ఇందు అంటే మతం కాదు జాతీయతనే నిజం గ్రహించాలి.

ఇక్కడ ఒక విషయాన్ని యావత్ ఆదివాసి సమాజం గమనించాలి ఇతర మతాలకు కన్వర్ట్ అయినవారు ఏ ఒక్కరూ కూడా తమ సంస్కృతి సంప్రదాయాలను పాటించకుండా వారి యొక్క క్రిస్టియన్ ముస్లిం మతాల ప్రతిపాదించిన సిద్ధాంతాలకు కట్టు బానిసల్ల అమలు చేస్తున్నారు. కానీ హిందూమతంలో చూసినట్లయితే ఇది ఒక జాతీయతగానే చూసే నిజాన్ని అర్థం చేసుకోవాలి. పెళ్లిళ్లలో గాని, ఆచార్య వ్యవహారాలలో గాని ఎటువంటి డోకా లేకుండా గిరిజనుల యొక్క మత విశ్వాసాలకు అనుగుణంగా హిందూమతంలో వారు పాటిస్తున్నారు. కానీ ఇదే అవకాశం క్రిస్టియన్, ముస్లిం మతాలలోకి మారిన గిరిజనులు పాటించకుండా మానసిక దౌర్భాల్యాలను కలిగించే విధంగా వారి మత బోధనలు ఉంటున్నాయి, వాటిని వారు పాటిస్తున్నారు. ఇక్కడ గిరిజనుల యొక్క విశ్వాసాలకు ఆచార వ్యవహారాలకు ఏ మాత్రం చోటు లేకుండా కట్టుదిట్టంగా ఆ మతం యొక్క ఆచార వ్యవహారాలను పాటించేటట్లు చేస్తున్నారు. కనుక గిరిజనులందరూ తప్పకుండా హిందూ మత కాలంలో హిందువులుగా జరగబోయే జనగణనలో నమోదు చేసుకోవడానికి ఉద్దీక్తులు కండి.



గిరిజనులు ఏ మతమైనా స్వీకరించవచ్చని కొంతమంది మహా మేధావులు తమ అభిప్రాయాన్ని వెలిబుచుతున్నారు కానీ ఇక్కడ వారు మతం మారిన తర్వాత తమకు ఆచార వ్యవహారాలను పండుగలను సంస్కృతి సంప్రదాయాలను, పాటించనప్పుడు వారు గిరిజనులుగా ఎలా గుర్తించబడతారు. వారు కూడా మైదాన ప్రాంత సాధారణ ప్రజల లాగానే తమ జీవన విధానాన్ని కొనసాగించినప్పుడు వారికి ఉన్న తమ ప్రత్యేక తెగల యొక్క ఆచార వ్యవహారాలు కనుమరుగైనక వాళ్ళని సమాజం ఎలా గిరిజనులుగా గుర్తించగలుగుతుంది అనే విషయం ఆ మహా మేధావులకి అర్థం కావాలి.

ప్రస్తుత సమాజంలో గిరిజనులు హిందువుగా హిందువులు గానే కొనసాగుతున్నారు కానీ వారిని ఎలాంటి ఆంక్షలు కట్టుబాట్ల కింద తమ యొక్క ఆచార వ్యవహారాలను సంస్కృతి సంప్రదాయాలను పండగలు పెళ్లిళ్లు మొదలగున వాటిని తమ విశ్వాసాలకు అనుగుణంగా ఇప్పటికీ ఈ వర్తమాన కాలంలో కొనసాగిస్తున్నారు. కానీ ఇతర మతాలలో మారిన గిరిజనులకు ఈ అవకాశం బొత్తిగా లేకుండా పోయింది. కాబట్టి గిరిజనులు తమ ఆచార వ్యవహారాలను సాంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి అంటే తప్పకుండా హిందువుగా నమోదు చేసుకోండి వచ్చే జనగణనలో హిందువు అంటే ఒక జాతీయత అనే భావనను ఇతర మతాల వాళ్ళు గుర్తించకపోవడం చాలా బాధాకరమైన విషయం. కాబట్టి భారతదేశ వ్యాప్తంగా అనేక కుట్రలు కుతంత్రాలు మన సమాజం మీద అనేక రకాలుగా దాడి చేస్తున్న ఎన్నటివంటి విషయాన్ని యావత్ ఆదివాసి మేధావులు ఉద్యోగులు యువత గమనించవలసిన అవసరం ఉంది.

ఇతర మతాలు కుహనా మేధావులు అల్లినా మాయ ప్రపంచంలో మన గిరిజన ఆచార్య వ్యవహారాలను సంప్రదాయాలను కట్టుబాట్లను బలి చేయకుండా రక్షించవలసిన అవసరం అన్ని తెగల సమూహాలు తీసుకోవలసిన అవసరం ఉన్నది.

**డాక్టర్ మైపతి సంతోష్ కుమార్**
**వనవాసి కళ్యాణ పరిషత్ ములుగు జిల్లా**